


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 07 మార్చి 2026
పేజీలు 17





## ఎక్సైజ్‌శాఖలో ప్రమోషన్ స్కాం?




అనంతపురం మేజర్ న్యూస్

హెడ్ కానిస్టేబుల్స్‌కు అన్యాయం, కోట్ల ముడుపుల ఆరోపణలు.

జి.ఓ. 33 (2017) ఉల్లంఘన!!

కోటాల గందరగోళం... సత్యసాయి జిల్లాకు చెందిన కీలక అధికారిపై విచారణ?

"రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల ఆదాయం అందించే ఎక్సైజ్ శాఖలో పదోన్నతుల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఎస్సై, పదోన్నతుల విషయంలో జి.ఓ. నెంబర్ 33 (2017)ను బహిరంగంగా ఉల్లంఘిస్తూ యూనిఫాం కేడర్ అయిన హెడ్ కానిస్టేబుల్స్‌ను పక్కన పెట్టారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా హెడ్ కానిస్టేబుల్స్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### జి.ఓ. 33 అమలు ఎక్కడ?

2017లో జారీ చేసిన జి.ఓ. నెంబర్ 33 ప్రకారం ఎక్సైజ్ శాఖలో ఎస్సై పోస్టుల భర్తీకి స్పష్టమైన కోటాలు నిర్ణయించారు.

- గ్రూప్,2 రిక్రూట్మెంట్ -- 35%
- హెడ్ కానిస్టేబుల్స్ -- 40%
- జూనియర్ అసిస్టెంట్లు -- 25%



అయితే ఈ కోటాలను అధికారులు సమానంగా అమలు చేయడం లేదని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

03 పేజీలో



ఉమ్మడి అనంతపురం జిల్లాలో
## వందే భారత్ రైలు వేళల్లో మార్పులు..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లా మీదుగా కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడ, కలబురగి (గుల్బర్గా)-బెంగళూరు-కలబురగి మధ్య తిరిగే వందేభారత్ ఎక్స్ ప్రెస్ రైలుసర్వీసులకు ప్రయాణీకుల సౌకర్యార్థం ఈనెల 15 నుండి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) స్టేషన్లలో రాకపోకల వేళలను స్వర్పమార్పులు చేసినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి యశ్వంతపూర్

మిగతా 02



## సూర్య,చంద్రప్రభ వాహనాలపై లక్ష్మీ నారసింహుడు

కదిరి, మేజర్ న్యూస్: బ్రహ్మోత్సవాలలో భాగంగా లక్ష్మీ నరసింహ స్వామి శుక్రవారం ఉదయం స్వామి వారు సూర్య ప్రభ వాహనం పై.. రాత్రి ప్రభ వాహనంపై భక్తులకు కనువిందు చేశారు. ఉదయం యాగశాలలో నిత్య కైంకర్యాలు నిర్వహించిన అనంతరం సూర్యప్రభ వాహనంపై శ్రీవారు ఆసీనులై తిరుమాడ వీధులలో భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి చంద్రప్రభ వాహనంలో స్వామివారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తిచేసిన అనంతరం మంటపోత్సవానికి స్వామి వారిని అర్చకులు చేర్చారు. లోకానికి వెలుగును పంచే సూర్యచంద్రులు సాక్షాత్తు ఉగ్ర నరసింహుడైన శ్రీవారికి బ్రహ్మోత్స వాలలో వాహనాలుగా మారడం

02



### వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిధులు కేటాయించండి

వ్యవసాయ మంత్రి అచ్చెన్నను కోరిన ఎమ్మెల్యే

4

### నగరవనం పార్క్ ప్రారంభానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం అభివృద్ధికి డిప్యూటీ సీఎం భరోసా - ఎమ్మెల్యే

4




శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము

కదిరి పట్టణము - శ్రీ సత్యసాయి జిల్లా ఫోన్ నెం: 08494 - 221066, 221366




2026 సం॥ శ్రీవారి బ్రహ్మరథోత్సవమునకు ఆహ్వానము

10-03-2026 (మంగళవారము) ఉ॥8:00గం॥ల నుండి ప్రారంభమగును

శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మరథోత్సవము (తేరు)

10-03-2026 (మంగళవారము) ఉ॥8:00గం॥ల నుండి ప్రారంభమగును

యావన్మంది భక్తాదులు శ్రీవారి బ్రహ్మరథోత్సవమునకు (తేరు) విచ్చేసి,వీక్షించి తరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నాము.

| తేది | వారం | ఉత్సవములు |
|---|---|---|
| 07-03-2026 | శనివారము | మోహిని ఉత్సవము |
| 08-03-2026 | ఆదివారము | ప్రజా గరుడోత్సవము |
| 09-03-2026 | సోమవారము | గజ వాహనం |
| 10-03-2026 | మంగళవారము | బ్రహ్మ రథోత్సవం (తేరు) |
| 11-03-2026 | బుధవారము | అశ్వ వాహనం |
| 12-03-2026 | గురువారము | తీర్థ వాది |
| 13-03-2026 | శుక్రవారము | పుష్ప యాగోత్సవం |


శ్రీ.వెండిదండి శ్రీనివాస రెడ్డి
ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణ అధికారి




గౌ॥శ్రీ॥కందికుంట వెంకటప్రసాద్ గారు
కదిరి శాసన సభ్యులు

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

**రాయదుర్గం గ్రామీణ సిఐ కే. వెంకటరమణ**



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి తమ భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవాలని రాయదుర్గం గ్రామీణ సీఐ కే.వెంకటరమణ పేర్కొన్నారు... శుక్రవారం మండల పోలీస్ స్టేషన్లో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులతో ఆయన ముచ్చటించారు... విద్యార్థులకు పోలీసులతో ఎలా మెలగాలని పలు అంశాలపై అవగాహన కల్పించారు... ఈ కార్యక్రమంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, పోలీస్ సిబ్బంది కృష్ణారెడ్డి, గంగన్న, ధనుంజయ, రమేష్, నాగరాజు, రంగారెడ్డి పాల్గొన్నారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో వందే భారత్ రైలు వేళల్లో మార్పులు..

*(మొదటి పేజీ తరువాయి)*

వెళ్ళే నంబర్ 20703 వందే భారత్ ఎక్స్ ప్రెస్ హిందూపురం నుండి మధ్యాహ్నం 12:17/19 బయలుదేరి యశ్వంతపూర్ వెళుతుంది.

తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి కాచిగూడ వెళ్ళే నంబర్ 20704 వందే భారత్ ఎక్స్ ప్రెస్ హిందూపురం నుండి మధ్యాహ్నం 03:55/57 గంటలకు బయలుదేరి కాచిగూడ వెళుతుంది. అలాగే గుల్బర్గా నుంచి బెంగళూరు వెళ్ళే నంబర్ 22231 వందే భారత్ ఎక్స్ ప్రెస్ సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)లో ఉదయం 11:13/15 గంటలకు, యలహంక నుంచి మధ్యాహ్నం 12:58/01:00 గంటలకు బయలుదేరి బెంగళూరు వెళుతుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్ళే నంబర్ 22232 వందే భారత్ ఎక్స్ ప్రెస్ యలహంకలో మధ్యాహ్నం 03:09/11 గంటలకు సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)లో సాయంత్రం 04:45/47 గంటలకు బయలుదేరి గుల్బర్గా వెళుతుంది.

**తిరుపతి-అకోల ఎక్స్ ప్రెస్ కు మొలకలచెరువులో హాల్టింగ్:**

రాయలసీమ మీదుగా తిరుపతి–అకోల–తిరుపతి మధ్య తిరుగుతున్న ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులకు ప్రయాణీకుల సౌకర్యార్థం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మొలకలచెరువు స్టేషన్ లో హాల్టింగ్/ స్టాపింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ప్రతి శుక్రవారాల్లో తిరుపతి నుంచి అకోల వెళ్ళే నంబర్ 07605 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు మొలకలచెరువుకు అదేరోజు మధ్యాహ్నం 02:49/50 గంటలకు బయలుదేరి అకోల వెళుతుంది. తిరుగు ప్రయాణంలో అకోల నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 07606 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు మొలకలచెరువులో ప్రతి ఆదివారాల్లో అర్ధరాత్రి ( సోమవారం తెల్లవారుజామున) 02:34/35 గంటలకు బయలుదేరి తిరుపతి వెళుతుంది.

# కేజీబీవీలో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరణ : యస్.ఓ. షబానా బేగం

గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాల కోసం ఈనెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎస్ఓ షబానా బేగం పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆరో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీ ఉన్న సీట్ల భర్తీకి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. అలాగే ఎంపికైన విద్యార్థుల జాబితా ఏప్రిల్ 13న విడుదల చేసి 13 నుంచి 17 వరకు విద్యాలయాల్లో విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలిస్తామని యస్ఓ షబానా బేగం పేర్కొన్నారు

# ఎక్సైజ్ కేసుల్లో వాహనముల బహిరంగ వేలం

**కళ్యాణదుర్గం సి ఐ గణేష్**



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన 03 ద్విచక్ర వాహనాలను 01 ఆటో ని, మొత్తము 04 వాహనాలను ఈ నెల 7 న ఉదయం 11.00 గంటల సమయములో ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, అనంతపురం ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణము లో బహిరంగ వేలము వేయబడును. కావున ఆసక్తి కలవారు ద్విచక్ర వాహనాలకు 1000 /- రూపాయలు ఆటోకు 3000/- రూపాయలు వేలం ఎంట్రీ రుసుమును చెల్లించి మరియు ఆధార్ కార్డు తో వేలము నందు పాల్గొనవచ్చు అని తెలియజేస్తున్నాము.

# బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ శివ, ఏ ఎస్ ఐ రాందాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఎస్ఐ శివ పోలీస్ వ్యవస్థలో వాడుతున్న అత్యాధునిక సాంకేతికను విద్యార్థులకు స్వయంగా వివరించారు. కమ్యూనికేషన్ వైర్లెస్ సెట్లు ద్వారా సమాచారం ఎలా చేరవేస్తారో వివరించారు. మహిళా రక్షణ శక్తి టీమ్ ఆధ్వర్యంలో మహిళా భద్రత కోసం రూపొందించిన "శక్తి యాప్" ప్రాముఖ్యతను, ఈవ్ టీజింగ్ అరికట్టడంలో పోలీసుల పాత్ర వివరించారు, గృహహింస, వేధింపులు ఎదురైనప్పుడు, సైబర్ వేధింపులు (సోషల్ మీడియాలో) ఇబ్బందులు, ఈవ్ టీజింగ్ లేదు ఏదైనా ఆపద కలిగినప్పుడు ఇక్కడ మీ సమస్యను మహిళా అధికారులతో స్వేచ్ఛగా చెప్పుకోవచ్చు, మీ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. "భయం వద్దు భరోసా ఇస్తాం" ఏదైనా సమస్య ఉంటే సంకోచించకుండా మహిళా పోలీస్ స్టేషన్ సంప్రదించాలని సూచించారు. యువత చదువుతోపాటు దేశ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు పోలీసులంటే భయం కాదు భరోసా ఉండాలి, సమాజంలో నేరాలు అరికట్టడంలో టెక్నాలజీ ఎంత కీలకం మీరు గమనించాలి. ముఖ్యంగా విద్యార్థులు మాదక ద్రవ్యాల వంటి వ్యసనాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఆపద వస్తే వెంటనే పోలీసులు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివ శంకర్ నాయక్, పోలీసులు నాగరాజు, జయసుధ, శ్రీనివాసులు, కేజీబీవీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విధులు, ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన : ఎస్ఐ చిన్నరాయుడు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా ఎస్పీ. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సందర్భంగా గుమ్మగట్ట మండలం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గుమ్మగట్ట పి స్ ఎస్ఐ చిన్నరాయుడు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పోలీసుల విధులు, వారు వినియోగించే ఆయుధాలు, పరికరాల పనితీరుపై వివరాలు తెలియజేశారు. రిసెప్షన్ సెంటర్లు, ఎస్హెచ్ఒ కార్యాలయం, విహెచ్ఎఫ్ సెట్స్, డయల్ 100/112 సేవల విధానం, రికార్డుల నిర్వహణతో పాటు వివిధ రకాల తుపాకుల వినియోగం గురించి విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే పోలీసు వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవడం భవిష్యత్తులో సమాజ సేవాభావాన్ని పెంపొందిస్తుందన ఎస్ ఐ చిన్న రాయుడు, సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోలీసుల సూచనలు ఆసక్తిగా ఆలకించారు. పోలీసు సిబ్బంది చేసిన స్ఫూర్తిదాయక వివరణలు విద్యార్థుల్లో చైతన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఎస్ ఐ చిన్న రాయుడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బెలుగుప్ప గ్రామంలో అభివృద్ధి పనులు

**కల్వర్టుకు రూ.4.50కోట్లు సిసి రోడ్డు, డ్రైనేజీలకు రూ.3కోట్లు మంజూరు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో బెలుగుప్ప నుండి తగ్గుపర్తి ప్రధాన రహదారిలో ఇటీవల వర్షాలకు కల్వర్టు (బ్రిడ్జి) నీటి ప్రవాహానికి దెబ్బతినడంతో, బస్సులు రావడానికి, పోవడానికి ఇబ్బంది కలగడంతో ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కల్వర్ట్ నిర్మాణానికి రూ. 4.50కోట్లు, అలాగే ఎంపీడీవో కార్యాలయం నుండి శ్రీనివాస్ కాన్వెంట్ వరకు డ్రైనేజీలు, సిసి రోడ్లకు రూ. 3కోట్లు మంత్రి మంజూరు చేయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తికాగానే ఈ పనులు ప్రారంభమవుతాయని, అందువలన ఈ పనులకు సంబంధించిన అధికారులు సర్వే పనులు కూడా మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఈ పనులకు నిధులు మంజూరు చేయడంతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సోదరుడు పయ్యావుల సీనప్పకు టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య ఆర్ అండ్ బి, డిఈ ప్రసాద్, ఏఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణపై అవగాహన ర్యాలీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దేవగిరి క్రాస్ లో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పైన అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎండలు ఎక్కువ అవుతుండటం రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వ్యవసాయం పనుల కోసం ఉదయం త్వరగా వెళ్లి పది గంటలలోపు పనులు ముగించుకొని విశ్రాంతి తీసుకోవాలని మరీ ముఖ్యాంగ 65సంవత్సరాలు పైబడినవారు గర్భవతులు బాలింతల తల్లులు చిన్నపిల్లలు ఎండకు తిరగడం మానుకోవాలని నూలు దుస్తులు వదులుగా ఉన్నటువంటివి ధరించాలని ఓఆర్ఎస్ ద్రావణం మజ్జిగ కొబ్బరి నీళ్లు వడదెబ్బ తగిలిన వారిని వెంటనే ఆస్పత్రి తీసుకొని వెళ్లాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.

# సూర్య, చంద్రప్రభ వాహనాలపై లక్ష్మీ నారసింహుడు





**›› మొదటి పేజీ తరువాయి**

విశేషం. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా అంబే శ్రీరామమూర్తి, సుగుణమ్మ, కీర్తన, లక్ష్మీనారాయణ, దేదీప్య తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, అధికారులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. స్వామివారి ఉత్సవాల సందర్భంగా డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి, పర్యవేక్షణలో పట్టణ సీఐ డివి నారాయణ రెడ్డి, రూరల్ సీఐ నాగేంద్ర, ఆఫ్ గ్రేడ్ సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐలు బాబ్ జాన్, భువనేశ్వరి, పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.



# ఎక్సైజ్‌శాఖలో ప్రమోషన్ స్కాం?

▸▸ మొదటి పేజీ తరువాయి




ఇక ప్రమోషన్ల వ్యవహారంలో భారీగా ముడుపులు కూడా చేతులు మారినట్టు ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సత్యసాయి జిల్లాకు చెందిన ఒక కీలక ఎక్సైజ్ అధికారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రమోషన్లు పొందిన సిబ్బందికి భరోసా ఇస్తూ పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారుల స్థాయిలో చర్చలు జరిగాయని, సంబంధిత అధికారిపై పూర్తిస్థాయి విచారణ జరుగుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

గ్రూప్-2 కోటాను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నప్పటికీ హెడ్ కానిస్టేబుల్స్‌కు కేటాయించిన 40 శాతం కోటా మాత్రం అమలు కావడం లేదని అంటున్నారు. మరోవైపు జూనియర్ అసిస్టెంట్లకు కేటాయించిన 25 శాతం కోటాను మించి పెద్ద ఎత్తున ఎస్సై పదోన్నతులు కల్పించడం వల్ల హెడ్ కానిస్టేబుల్స్‌కు అవకాశాలు దాదాపు లేకుండా పోయాయని ఉద్యోగ సంఘాలు విమర్శిస్తున్నాయి.

**కమిటీ నివేదికలు కూడా పక్కనపెట్టారా? :** ఇంతకు ముందు కొందరు కమిషనర్లు నియమించిన ప్రత్యేక కమిటీలు కూడా ఎక్సైజ్ శాఖలో హెడ్ కానిస్టేబుల్స్ సంఖ్య చాలా తక్కువగా ఉందని, వారికి పదోన్నతులు కల్పించాల్సిన అవసరం ఉందని నివేదికలు ఇచ్చినట్టు సమాచారం. అయినప్పటికీ ఆ సూచనలు అమలు చేయడంలో అధికారులు విఫలమయ్యారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

**రివర్షన్ వివాదం :** ఇటీవల ప్రమోషన్ల సర్దుబాటు (రివర్షన్) అంశం కూడా వివాదానికి దారి తీసింది. అధికంగా ఉన్న జూనియర్ అసిస్టెంట్లను వెనక్కి పంపాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ, తక్కువ సంఖ్యలో ఉన్న హెడ్ కానిస్టేబుల్స్‌ను మాత్రమే రివర్షన్‌కు పంపాలన్న ప్రయత్నం జరుగుతోందని ఉద్యోగ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

**కోట్ల ముడుపుల ఆరోపణలు :** ప్రమోషన్లు, బదిలీలు నిలిపివేస్తామని భరోసా ఇస్తూ కొందరు అధికారులు భారీగా ముడుపులు స్వీకరించినట్టు ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది. గత నెలలోనే సుమారు రెండు కోట్ల రూపాయల వరకు లావాదేవీలు జరిగినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు, విజిలెన్స్ శాఖ విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

30 ఏళ్ల సేవ... అయినా పదోన్నతి లేదు. డిగ్రీలు పూర్తి చేసి మూడు దశాబ్దాలపాటు సేవలు అందించిన హెడ్ కానిస్టేబుల్స్ కూడా పదవీ విరమణకు చేరువలో ఉన్నప్పటికీ ఎస్సై పదోన్నతి పొందలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఇతర కేడర్లకు చెందిన సిబ్బంది తక్కువ కాలంలోనే ఎస్సైగా ఎదుగుతున్నారని అంటున్నారు. ప్రభుత్వానికి ఉద్యోగుల డిమాండ్ ఈ పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి. జి.ఓ. 33 (2017)ను పూర్తిగా అమలు చేయాలి. హెడ్ కానిస్టేబుల్స్‌కు 40% కోటా భర్తీ చేయాలి. జూనియర్ అసిస్టెంట్ల ప్రమోషన్లపై సమగ్ర విచారణ జరపాలి. ముడుపుల ఆరోపణలపై విజిలెన్స్ దర్యాప్తు చేపట్టాలి. అని రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. సత్యసాయి జిల్లా కీలక అధికారి పూర్తి వివరాలు ఆయన ఐడెంటిటీ **మరో సంచికలో..**

## పోలీస్ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రజల సంరక్షణ కోసం నిరంతరం పనిచేసే పోలీస్ వ్యవస్థ, చట్టాల గురించి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు అర్బన్ సీఐ జయానా యక్ శుక్రవారం అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో డీఎస్పీ రవిబాబు సమక్షంలో స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థినులకు " ఓపెన్ హౌస్" కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహించే రికార్డులు, కేసులను నమోదు చేసే విధానం, లాకప్, క్రైం చార్ట్, పోలీస్ కమ్యూనికేషన్ సిస్టమ్, డయల్ 100, ట్యాబ్, డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రోన్ కెమెరా, గ్రామాల మ్యాప్ తదితర అంశాలతో పాటు చట్టాల ప్రాముఖ్యత, అసాంఘిక శక్తులు, నేర కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసు లు తీసుకునే చర్యల గురించి విద్యార్థుల కు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేరుశనగ పంట కోత, నిల్వలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే మేలు ..

### ఏడిఏఎస్ సత్యనారాయణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : డివిజన్ పరిధిలోని రైతులు వేరుశనగ పంట కోత సమయంలో అదేవిధంగా వేరుశనగ కాయలు నిల్వ చేయడంలో సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మేలని ఏడిఏ ఎస్ సత్యనారాయణ సూచించారు. శుక్రవారం మండలంలో చిన్న ముష్టూర్ రైతు గొల్ల నాగభూషణం సర్వే నంబర్ 827లో వేరుశనగ పంట కోతను పరిశీలించిన ఏడిఏ ఎస్ సత్యనారాయణ ఆయనకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. రైతు ట్యాగ్ 24 రకం వేరుశనగ సాగు చేయగా ఎకరానికి 35 బ్యాగుల దిగుబడి వచ్చిందని, క్వింటాల్ ధర రూ.8500 ఉన్నట్లు తెలిపారు. ఏడిఏ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో ప్రస్తుతం రబీ సీజన్ 2025-26 వేరుశనగ పంట సాగు సాధారణ విస్తీర్ణం 1915 హెక్టార్లు కాగా 1382 ( 72 శాతం) పంట సాగులో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే పలు గ్రామాల్లో రైతులు వేరుశనగ పంట కోత ప్రారంభించారని, పంట కోత సమయంలో అదేవిధంగా వేరుశనగ కాయలు నిలువ చేయడంలో సరియైన యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. మొక్కల ఆకులు, కొమ్మలు పసుపు వర్ణంగా మారి, కాయ డొల్ల లోపలి భాగం నలుపుగా మారినప్పుడు పంట కోతలు మొదలు పెట్టాలన్నారు. ప్రతి మొక్కలు 80శాతం ముదిరి ఉండాలని, కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలని, భూమి నుండి మొక్కలను తీయటానికి ట్రాక్టర్ తో నడిచే బ్లేడు, గుంటక, లేదంటే వేరుశనగ డిగ్గర్ వాడుకోవాలని అవగాహన కల్పించారు. చెట్ల నుండి కాయలను వేరు చేయడానికి పచ్చి లేక ఎండు కాయలను వేరు చేయు యంత్రాలు ఉపయోగించాలన్నారు. రబీలో ఉత్పత్తి అయిన విత్తన కాయలను విత్తనం కొరకు నేరుగా ఎండలో ఎండబెట్టకుండా నీడలో ఆరబెట్టాలని సూచించారు. కాయల్లో తేమశాతం లోపల ఉండే విధంగా ఆరబెట్టి, పాలిథిన్ లైనింగ్ ఉన్న సంచల్లో నిలువ చేయాలని తెలిపారు. వేరుశనగ కాయల నిల్వలో కాయ తొలుచు పురుగు, ఇతర కీటకాల నుంచి రక్షణకు 2, 3 వారాలకు ఒకసారి మలాథియాన్ ద్రావణాన్ని 150 మిల్లీలీటర్లు 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని లేదంటే డెల్టా మెత్రిన్ 0.5 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఈఓ భరద్వాజ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు ప్రారంభం..



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కండ్ల గూడూరు గ్రామంలో నూతనంగా పునర్నించిన ఆంజనేయస్వామి ఆలయం ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలో ని కండ్ల గూడూరు గ్రామంలో పురాతన ఆంజనేయ స్వామి ఆలయాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నిర్మించారు అందులో భాగంగా శుక్రవారం అంకురార్పణ పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రం చరణాల మధ్య అంకురార్పణ గణపతి హోమం పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు రక్షకంకణం దీక్ష స్వీకరించారు.

## బెలుగుప్ప కేంద్రంలో రెండు సెంటర్లలో పదవ తరగతి పరీక్షలు

### పోలీస్ స్టేషన్ కు పదవ తరగతి సెట్ వన్ ప్రశ్నపత్రాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో మార్చి 16వ తేదీ మొదలవుతున్న పదవ తరగతి పరీక్ష రెండు కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని, శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 218 విద్యార్థులు, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 221మంది విద్యార్థులు మొత్తంగా 439మంది పదవ తరగతి పరీక్షలు రాయడం జరుగుతుందని ఎంఈఓ లు గోవిందరాజులు, హరికృష్ణ తెలిపారు. పదవ తరగతి సెట్ వన్ ప్రశ్న పత్రాలు జిల్లా అధికారుల నుండి బెలుగుప్పకురావడం జరిగిందని, ఆ ప్రశ్న పత్రాలను ఎగ్జామ్స్ సెంటర్ కస్టోడియన్ లు స్వీకరించి పోలీస్ స్టేషన్ స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ సెంటర్ కస్టడీయన్లు బెలుగుప్ప ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ ప్రసాద్, పాల్వాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సి గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో.. ఒకటో తరగతి ప్రవేశాలకు చురుగ్గా చర్యలు



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తయిన చిన్నారులను, కాన్వెంట్లకు వెళ్లే విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో, ఆపై తరగతుల్లో ప్రవేశాలకు మూడు రోజుల నుంచి చురుకైన చర్యలు చేపట్టినట్లు మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. శుక్రవారం మండలంలోని చాబాల గ్రామంలో ఐదేళ్ల నుండి ఒకటో తరగతిలో చేరే పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు ఎంఈఓ 2 తిమ్మప్ప ఉపాధ్యాయులతో కలిసి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఒకటో తరగతి చేరే పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని గుర్తు చేశారు. చిన్నారుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి వీధిని సందర్శించి ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే భవిష్యత్తు బాగుంటుందని, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి అనవసరంగా డబ్బులు వృధా చేసుకోవద్దని తల్లిదండ్రులకు దిశా నిర్దేశం చేశారు. గత మూడు రోజుల నుంచి 50 మంది దాకా చిన్నారులను గుర్తించి ఇప్పటికే 30మందికి ప్రవేశాలు కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశులు, ఉపాధ్యాయులు ఏ రాజేష్, ఎం శ్రీధర్, జి గిరిధర్, శకుంతలమ్మ, మధ్యాహ్న భోజన నిర్వాహకులు గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనింగ్ లో భాగంగా కంబదూరు స్టేషన్‌కు వచ్చిన ట్రైనీ ఐపీఎస్ అశ్విన్





కంబదూర్ మేజర్ న్యూస్ : ట్రైనింగ్ లో భాగంగా కమ్మదూరు పోలీస్ స్టేషన్ కు శుక్రవారం ట్రైనింగ్ ఐపిఎస్ అధికారి అశ్విన్, డీఎస్పీ రవిబాబు, సీఐ నీలకంటేశ్వర సందర్శించారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్ కు సంబంధించిన పలు కేసులను ట్రైనింగ్ లో భాగంగా డి.ఎస్.పి, సీఐఎస్ఐ లోకేష్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రౌడీ షీటర్ లకు లాండ్ ఆర్డర్ పోలీసులు చట్టాలపై వారికి వివరిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టాలను ఉల్లంఘిస్తారని వారికి సూచించారు. అంగన్వాడి కార్యకర్తలను పలు సమస్యలపై ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి అశ్విన్ ట్రైనింగ్ లో భాగంగా కంబదూరు పోలీస్ స్టేషన్ను సందర్శించి పలు కేసుల విషయాలలో ట్రైనింగ్ లో భాగంగా అడిగి తెలుసుకున్నారని, రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ద్వారా సక్రమార్గంలో పెట్టాలని, అఘాయిత్యాలకు పాల్పడకుండా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించకూడదని డిఎస్పి పేర్కొన్నారు. కంబదూర్ ఎస్సై లోకేష్ పనితీరును ఐపీఎస్ ట్రైనింగ్ అధికారి అశ్విన్ అభినందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఐపీఎస్ ట్రైనింగ్ అధికారి అశ్విన్, డీఎస్పీ రవిబాబు, అర్బన్ సీఐ నీలకంఠేశ్వర్, ఎస్సై లోకేష్, ప్రజలు ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని పోలీసులు ప్రారంభించారు. పోలీసులకు కంబదూరు పట్టణ ప్రజలు ఘన సన్మానం చేశారు.

## బొమ్మనహాల్ మండలంలో ట్రాన్స్‌ఫార్మర్ల కొరత

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల వ్యాప్తంగా ట్రాన్స్ఫార్మర్ కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాన్స్ఫార్మర్లు కావాలని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని మూడేళ్లు గడుస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. రైతులు పంటలు సాగు చేసుకోవడం కోసం ట్రాన్స్ఫార్మర్ల కోసం ఎదురుచూస్తున్నారు. దరఖాస్తులు చేసుకొని ఏళ్లు గడుస్తున్న రైతులు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. రైతులు ట్రాన్స్కో కార్యాలయం చుట్టూ ట్రాన్స్ఫార్మర్ల కోసం తిరుగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులకు వెంటనే ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఇంటి, నీటి పన్నులపై ప్రత్యేక దృష్టి..

**పన్నుల వసూళ్లకు ప్రజల వద్దకే డిప్యూటీ కమిషనర్ ఎం అంజయ్య..**



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం: నగరంలో ఇంటి పన్ను, నీటి పన్ను బకాయిల వసూళ్లను వేగవంతం చేసేందుకు అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ఎం. అంజయ్య స్వయంగా రంగంలోకి దిగారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నేరుగా ప్రజల వద్దకు వెళ్లి పరిస్థితులను పరిశీలిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పన్ను బకాయిలు ఉన్న ఆస్తి యజమానులను సంప్రదించి వెంటనే బకాయిలు చెల్లించాలని ఆయన సూచిస్తున్నారు. నగర అభివృద్ధి పనులు సమర్థవంతంగా కొనసా గాలంటే పన్నుల వసూళ్ళ ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. వసూళ్ల ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, విధుల్లో అలసత్వం చూపిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు. అలాగే పన్ను బకాయిలు ఉన్న ఆస్తి యజమానులు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి తమ బకాయిలను చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. నగరంలో పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పన్నుల ఆదాయం కీలకమని పేర్కొంటూ ప్రజలు పన్నులను సమయానికి చెల్లించాలని డిప్యూటీ కమిషనర్ ఎం. అంజయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఓ సుజాత. ఆర్ఐ రఘునాథ్ రెడ్డి. ఆర్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు

## ఎంపీఈవోలకు.. ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోండి

**ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా బహుళ ప్రయోజన విస్తరణాధికారులు (ఎంపీఈవోలు) చాలీచాలని వేతనాలతో, అభద్రతా భావంతో వ్యవసాయ శాఖలో విధులు నిర్వర్తిస్తున్నారని వారిని రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఎమ్మెల్సీ శాసనమండలిలో మాట్లాడుతూ ఈ అంశాన్ని లేవనెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1386మంది ఎంపీఈవోలు చాలీచాలని వేతనాలతో వ్యవసాయ సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా, అంది అందని వేతనాలతో తమ జీవితాలను నెట్టుకొస్తున్నారని చెప్పారు. 3, 4నెలలు దాటినా ఎంపీఈఓ లకు వేతనాలు సక్రమంగా అందడం లేదని వాపోయారు. ప్రస్తుతం సచివాలయ వ్యవసాయ సిబ్బందితో సమానమైన సేవలు రైతులకు అందిస్తున్నారని, అయితే వారికి రెగ్యులర్ వేతనం రూ.30వేల దాకా చెల్లిస్తూ, ఎంపీఈఓ లకు మాత్రం రూ.15వేల వేతనంతో సరిపెడుతున్నారని తెలిపారు. 2014-19లో గత తెదేపా పాలనలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపీఈవోల వ్యవస్థను తీసుకొచ్చినట్లు మరోసారి గుర్తు చేశారు. ఇప్పటికైనా బహుళ ప్రయోజన విస్తరణ అధికారుల సమస్యను వ్యవసాయ శాఖ ప్రభుత్వంతో చర్చించి సత్వరమే వారిని రెగ్యులరైజ్ చేసి వారిలో ఉన్న అభద్రతా భావాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి శాసనమండలిలో ప్రస్తావించారు.

## పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పరిశీలించిన జాయింట్ కలెక్టర్





యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి కమలపాడు కుందనకోట గ్రామాలలో తలపెట్టనున్న పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ శుక్రవారం పరిశీలించారు. అంతకు ముందు యాడికి తహసిల్దార్ కార్యాలయం నందు ముటేషను, దరఖాస్తులను పరిశీలించారు. పిజిఆర్ఎస్ దరఖాస్తులు అర్జీలు వాటిపై తీసుకున్న చర్యలు నివేదికలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**వ్యవసాయ మంత్రి అచ్చెన్నను కోరిన ఎమ్మెల్యే కాలవ**



వ్యవసాయ మంత్రికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి పనుల కోసం రూ.6.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును కోరినట్లు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉండాల హనుమంత రెడ్డి తో కలిసి శుక్రవారం మంత్రి కింజారపు అచ్చెన్నాయుడును కలిసి వినతి పత్రం అందజేసినట్లు కాలవ తెలిపారు. రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కణేకల్లు సబ్ మార్కెట్ యార్డు లో అర్ధాంతరంగా ఆగిపోయిన గోదాము భవన పునః నిర్మాణం కోసం కేంద్ర మార్కెట్ ఫండ్ నుండి రూ.2.50 కోట్లు, రాయదుర్గం మార్కెట్ కమిటీ పరిధిలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో మిర్చి, చింతపండు, పప్పుశనగ మరియు కందులు మొదలగు వ్యవసాయ ఉత్పత్తులను రైతులు కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచడం కోసం కోల్డ్ స్టోరేజీల నిర్మాణాలకై రూ.4 కోట్లు మంజూరు చేయాలని కోరినట్లు కాలవ తెలిపారు. అలాగే రాయదుర్గం నియోజకవర్గంలో 5,245 హెక్టార్లలో జొన్న పంట సాగు చేయగా 10,490 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని ఈ పంట క్వింటాల్ కు ప్రభుత్వం రూ.3,699 మద్దతు ధర ప్రకటించగా, బహిరంగ మార్కెట్లో కేవలం రూ.2,500 మాత్రమే ఉందని తెలిపారు. అలాగే 26,868 హెక్టార్లలో మొక్కజొన్న పంటను సాగు చేయగా 80,604 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న పంటకు ప్రభుత్వం రూ.2,400 ల మద్దతు ధర ప్రకటించగా, బహిరంగ మార్కెట్లో రూ.1,500 నుండి రూ.1,700 ధర పలుకుతోందన్నారు. కావున జొన్న, మొక్కజొన్న రైతులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రిని విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకు వ్యవసాయ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## గుంతకల్లు రైల్వేలో పెరుగుతున్న మహిళా సిబ్బంది..



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో మహిళా సిబ్బంది సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. గతంతో పోలిస్తే మహిళా సిబ్బంది సంఖ్య గ్రాఫ్ రెండంకెల నుండి నాలుగు అంకెలకు చేరుకుంది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి. అకౌంట్స్ విభాగంలో 17, సాధారణ పరిపాలన విభాగంలో 4, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 165, కమర్షియల్ విభాగంలో 162, విద్యుత్ విభాగంలో 112, మెకానికల్ విభాగంలో అత్యధికంగా 210, మెడికల్ విభాగంలో 123, ఆపరేటింగ్ విభాగంలో 121, పర్సనల్-38, సెక్యూరిటీ-55, ఎస్ అండ్ టి- 81, స్టోర్స్-5 మంది చొప్పున మొత్తం 1,093 మంది మహిళలు గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం మార్చి 8 తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రైల్వేలో ఘనంగా జరుపుకుంటారు. మహిళల హక్కులు, సమానత్వం,సాధికారత గురించి అవగాహన పెంచడం ఈ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పది. కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. మహిళలు విద్య, వైద్యం, రాజకీయాలు, శాస్త్ర సాంకేతిక రంగాలు, వ్యాపారం వంటి అనేక రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. గతంలో మహిళలకు అనేక పరిమితులు ఉండేవి. అయితే కాలక్రమేణా మహిళలు ఆ అడ్డంకులను అధిగమించి తమ సామర్థ్యాన్ని ప్రపంచానికి నిరూపించారు. ఈ రోజు మహిళలు అంతరిక్షం నుంచి సైన్యం వరకు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మొదటిగా 1908లో అమెరికాలో మహిళా కార్మికులు తమ హక్కుల సాధన కోసం చేసిన ఉద్యమం నేపథ్యంలో ప్రారంభించారు. తరువాత 1910లో కోపెన్‌హాగెన్‌లో జరిగిన మహిళా సమావేశంలో ఈ దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మార్చి 8న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, హింస, వివక్షను నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళలకు సమాన హక్కులు, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం సమాజం యొక్క బాధ్యత. మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబం, సమాజం, దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. మహిళలను గౌరవించడం, వారికి సమాన అవకాశాలు ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత. "మహిళ సాధికారతే సమాజ అభివృద్ధికి మూలం" అనే సందేశంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం రైల్వేలో గత కొన్ని సంవత్సరాలుగా వస్తోంది.

## నగరవనం పార్క్ ప్రారంభానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఆహ్వానించిన ఎమ్మెల్యే

**ప్రతి గ్రామానికి రోడ్డు నిర్మించాలని డిప్యూటీ సీఎంను కోరిన ఎమ్మెల్యే**

**జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి నీరు అందిస్తాం - డిప్యూటీ సీఎం**

**ఎమ్మెల్యే సురేంద్రబాబుతో ఇష్టగోష్టిగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**కళ్యాణదుర్గం అభివృద్ధికి డిప్యూటీ సీఎం భరోసా - ఎమ్మెల్యే**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం పట్టణ నగరవనం పార్క్ ప్రారంభానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆహ్వానించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాలయంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఉపముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా కళ్యాణదుర్గం పట్టణ అభివృద్ధికి కూటమి పెద్దల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అదేవిధంగా, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా కళ్యాణదుర్గం నగరవనం పార్కును ప్రారంభానికి ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ద్వారా ప్రతి గ్రామానికి రోడ్డు వేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వినతిపత్రం అందజేశామన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి ద్వారా ప్రజలకు నీళ్లు అందించాలని ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సంబంధించి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని, నియోజకవర్గ సమస్యలు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కలిగించడంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు.

# అక్రమ వసూళ్లకు కారణం అక్రమ నియామకాలేనా..







**అక్రమ నియామక ఉద్యోగులను కాపాడే ప్రయత్నం చేస్తున్న ఏ.డి..!!**

**ఆర్థిక సమ్మతులు, రిజర్వేషన్‌లు లేకుండా ఉద్యోగాల కొనసాగింపు**

**అప్కోస్ విలీనం లో అక్రమాలకు పాల్పడిన ఏ.డి సాయి గ్రేస్ పై చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కు ఫిర్యాదు చేసిన ఏ. ఐ.ఎస్.బి నేతలు.బి**

**ఔట్ సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్లను తొలగించే అవకాశం ఉందని చెబుతున్న న్యాయ నిపుణులు**

**నేటి వరకు అక్రమ ఉద్యోగులు ఓబులేసు , మూర్తి పై చర్యలు తీసుకోని ప్రిన్సిపాల్**

**అనంతపురం మేజర్ న్యూస్**


అక్రమ వసూళ్ల వెనుక భారీ కుట్ర.

జిల్లా వైద్య కళాశాల లో అక్రమ వసూళ్ల కలకలం రేపిన విషయం తెలిసిందే . దీనికి సంబంధించిన సూత్రధారులను వదిలేసి కేవలం ముగ్గురు మీద కళాశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్ వేటు వేయడం జరిగింది. అసలు వాస్తవాలు వెలుగులోకి రావడంతో మరింత ఉత్కంతబరితమైన పరిస్థితులు నెలకొన్నాయి. అక్రమ వసూళ్ల వెనుక కారణం అక్రమ నియామకాలు సరిదిద్దుకోవడానికి అని తేలిపోయింది. 33 మంది అక్రమ నియామకాలను కాసులకు కక్కుర్తి పడి అప్పటి ఏ.వో గా పనిచేసిన మహిళా అధికారిణి అని తేలిపోయింది. చేసిన అక్రమాలను కప్పుబుచ్చుకోవడానికి మరిన్ని తప్పులు చేస్తూ కళాశాల పేరుకు కళంకం తెచ్చే విధంగా వ్యవహరిస్తోందని నిరుద్యోగులు మండిపడుతున్నారు. దీనిపై సుదీర్ఘ పోరాటం చేస్తూ అక్రమ నియామకాలు అరికట్టి అనంతపురం లో అర్హత గల నిరుద్యోగులు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కు కోరడం అయినది. సాక్ష్యాధారాలు ఉన్నాకూడా మూర్తి, ఓబులేసు పై చర్యలు తీసుకోవడం లో నిర్లక్ష్యం వెనుక అధికారుల తీరు అర్థం అవుతోంది. అక్రమ నియామకం అయిన అనంతపురం వాసి అంటూ చెప్పుకుంటూ వున్న మూర్తి అనే తెలంగాణ వాసి సంపాదన అనంతపురం లో ఆస్తులు మాత్రం తెలంగాణ లో ఉన్నట్లు ఆధారాలు లభ్యం అయ్యాయి. ఆకుల మూర్తి అనే ల్యాబ్ టెక్నీషియన్ వనపర్తి జిల్లా వెలిగొండ మండలం చిన్నంబవి గ్రామంలో సర్వే నంబర్ 499/1 , 501/1,611/2 , 634-2, 635-2, 535,633 సర్వే నంబర్లలో 5 నుండి పది ఎకరాల భూములు కలిగి ఉన్నట్లు సమాచారం. ఆధారాలు ఉన్నా కూడా అనంతపురం వాసిని అంటూ చెప్పుకోవడం ఆశ్చర్యంగా ఉందంటూ పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. తప్పులు ఉన్నా కూడా తప్పుడు ఫైల్ ను డీ. యం ఈ కు పంపడం లో ఎ. వో చౌడేశ్వరి సంతకాలు తో ఆమె పాత్ర కూడా ఉన్నట్లు సమాచారం.

## ఫిర్యాదు చేసిన ఏఐఎస్బి నేతలు




ఈ వ్యవహారంపై స్పందించిన అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ, లంచం ఇవ్వడం కూడా నేరమే, లంచం తీసుకోవడం కూడా నేరమే అనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ కేసులో 35 ఎల్.టి లను బాధితులుగా చూపించుకునే ప్రయత్నం జరుగుతోందని, కానీ వారు కూడా ఈ వ్యవహారంలో భాగస్వాములేనని అన్నారు.ఏది ఏమైనా తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన 35మంది ఎల్.టి ఉద్యోగులు మరియు తప్పుడు ఫైల్ ను డి .ఏం. ఈ కు పంపిన కళాశాల అధికారులు పైన చర్యలు తీసుకోవాలి అని ఆయన కోరారు. అక్రమ నియామకాలపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అంతవరకు తమ పోరాటం ఆగదని పృధ్వి స్పష్టం చేశారు. అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో అక్రమ నియామకాల వ్యవహారం మరింత వివాదాస్పదంగా మారకుండా అధికారులు జాగ్రతపడి కళాశాల కు కళంకం వాటిల్లకుండా చూడటం మంచిది అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## బాలయ్య ఆదేశాల మేరకు ఇఫ్తార్ విందు నిర్వహిస్తాం...

**లేపాక్షి మేజర్ న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు లేపాక్షి మండల వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు త్వరలోనే ఇఫ్తార్ విందు ఏర్పాట్ల గురించి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్ర, వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ ల అధ్యక్షతన స్థానిక జామియా మసీదులో మైనారిటీ కుల పెద్దల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు స్థానిక మైనార్టీ పెద్దల తో కలిసి విందుకు సంబంధించి ఏర్పాట్లను తెలుసుకొని , వెంటనే పనులు పూర్తి చేయాలని స్థానిక నాయకులకు తెలిపారు, ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నెలలో కఠోర దీక్షతో ఉపవాసాలు తో ఉంటున్నటువంటి ప్రతి ఒక్కరికి ఇఫ్తార్ విందు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు , ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా ఇఫ్తార్ విందు నిర్వహిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కన్వీనర్ అభిలాష్,రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప , జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్, లేపాక్షి పంచాయతీ అధ్యక్షుడు గోవిందు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, తెలుగు యువత అధ్యక్షుడు ఎన్. బి.కె మూర్తి, మైనార్టీ సీనియర్ నాయకుడు షేక్షావలి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, రఫీక్, సిటీ ఆంజనేయులు, సుబ్బప్ప, శ్రీరామప్ప, చంద్రశేఖర్, అంగడి అంజి , అప్సర్, నూర్ భాషా, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు..

**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శుక్రవారం ప్రధానోపాధ్యాయులు జి అరవింద్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వారిచే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పాల్సినటువంటి జాగ్రత్తలు, ప్రభుత్వం వారు నిర్వహిస్తున్నటువంటి ప్రధాని జన్ధన్ యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన,ప్రమాద సురక్ష,అటల్ పెన్షన్ యోజన వంటి కార్యక్రమాలపై విద్యార్థినీ విద్యార్థులకు ఆటపాటల ద్వారా నాటక రూపంలో కళాకారుల బృందం చే కొన్ని స్కిట్లను ప్రదర్శింప చేసి అవగాహన కల్పించారు .18 సంవత్సరాలు నిండిన తర్వాత ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను నిర్వహించాలని తెలియజేసి విద్యార్థులకు వ్యాస రచన, వకృత్వ పోటీలను,క్విజ్ లను నిర్వహించారు. అలాగే గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ హరి నారాయణ, ఫీల్డ్ ఆఫీసర్ మోహన్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగినది



## వైభవంగా విగ్రహ ప్రతిష్ట పూజలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానం ఆవరణలో శివాలయం వద్ద శుక్రవారం ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ పార్వతీదేవి అమ్మవారు, నాగదేవతల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. దాతలు ఎం. కొత్తపల్లి గ్రామానికి చెందిన మంజుల గిరి, శివాలయం నిర్మాణ దాత రఫీ,రమణప్పల కుమార్తె , అల్లుడు పద్మజ,రవి సహాయ సహకారాలతో శ్రీ పార్వతీదేవి అమ్మ వారు, నాగదేవతల విగ్రహాలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి పురో హితులు పంచరత్న సురేష్ శర్మ మంత్రోచ్ఛారణలతో విగ్రహాల ప్రతిష్ట శుభకార్యం నిర్వహించారు. ఎంపీడీవో శివరాం ప్రసాద్ రెడ్డి,సొసైటీ మేనేజర్ వై. లక్ష్మిరెడ్డి,ఏపిఓ మంజుల,సిఈఓలు రాంమోహన్, రామాంజినేయులు,టెక్నికల్ అసిస్టెంట్లు ఆంజనేయులు,రాంబాబు, పవిత్ర జ్యువెలరీ రామాచారి తదితరులు పాల్గొన్నారు. వందలాది మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు హెల్పర్ రవి, శివాలయం నిర్మాణ దాత రఫీ బ్యాంక్ శీను,ఎబివిపి వాసుదేవ, మల్లెల రమేష్, రామ్మోహన్, ఓళిగ సుధాకర్, గణేష్,సీసీ కెమెరా శంకర్ తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.



## పాఠశాలకు బీరువాలు విరాళం

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తంగేడుకుంట ప్రాథమిక పాఠశాలకు రూ.30వేలు విలువగల రెండు బీరువాలను అసోసియేట్ ప్రొఫెసర్ హెచ్ కె అమర్నాథ్ తల్లి హెచ్ కె భ్రమరాంబ జ్ఞాపకార్థం విరాళం అందించారు. వారి తండ్రి ఇదే పాఠశాలకు భూమి విరాళంగా అందజేశారని, అందుకే పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తున్నానని, పాఠశాలకు నిత్యావసరాలు ఏదైనా ఉంటే ఇక కూడా అందిస్తానని తెలియ జేశారు. దీనితో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. బీరువాలను అమర్నాథ్ అన్న కుమారుడైన హెచ్ కె కిషోర్ ద్వారా పాఠ శాలకి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు విశ్వనాథ్ సుధాకర్ నాయక్, జనార్ధన,తిరుపాల్ నాయక్, రాజేష్, గ్రామస్తులు నరేష్, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు. కాగా పాఠశాలకు బీరువాలు వితరణ చేసిన అసోసియేట్ ప్రొఫెసర్ అమర్నాథ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.



## నేడు లక్ష్మీ నారసింహునికి మోహిని అలంకరణ

**కదిరి, మేజర్ న్యూస్:** ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో శనివారం రాత్రి (నేడు) లక్ష్మీ నరసింహ స్వామి మోహిని అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. రాత్రి 9 గంటలకు ప్రత్యేక తీసుకొచ్చిన పుష్పాలతో స్వామివారిని మోహిని రూపంలో విశేషాలంకరణ గావిస్తారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో శ్రీవారి కల్యాణోత్సవం, బ్రహ్మ గరుడసేవ, మోహిని ఉత్సవం, బ్రహ్మ రథోత్సవం ప్రధానమైనవి. మోహిని ఉత్సవానికి భక్తులు విశేషంగా తరలి వస్తారు. శనివారం రాత్రి ప్రారంభ మయ్యే ఉత్సవం ఊరేగింపు కార్యక్రమం ఆదివారం కూడా కొనసాగనుంది.



## పరిగి తహశీల్దార్ కార్యాలయంలో
# చలివేంద్రం ఏర్పాటు




**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండల తహసీల్దార్ కార్యాలయంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండల తహసీల్దార్ హసీనా సుల్తానా ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో మండల కార్యాలయానికి స్థానిక సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు, అలాగే కార్యాలయ సిబ్బంది దాహార్తిని తీర్చుకునేందుకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.ప్రతిరోజూ వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యలతో కార్యాలయానికి వస్తుండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో అవసరం : తహశీల్దార్ సురేష్



**ధర్మవరం రూరల్ మార్చి 6 మేజర్ న్యూస్:** వేసవి కాలం దృష్ట్యా కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ధర్మవరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని తహసీల్దార్ సురేష్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కార్యాలయ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, పాదచారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని కార్యాలయ సిబ్బంది మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చెవుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి..




**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** అధిక శబ్దం, మొబైల్ ఫోన్లు, హెడ్ ఫోన్లను ఎక్కువ సేపు వినడం వంటి కారణాలవల్ల వినికిడి సమస్యలు పెరుగుతున్నాయని, చెవుల సంరక్షణపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం పేర్కొన్నారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం వద్ద నుంచి వై జంక్షన్ వరకు ప్రజల చెవులు ఆరోగ్యం వినికిడి సమస్యల నివారణ పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో వినికిడి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, చెవులలో నొప్పి, వినికిడి తగ్గడం, శబ్దం వినిపించడం వంటి సమస్యలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలన్నారు. చిన్నపిల్లల్లో వినికిడి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా అవసరమని, సరైన సమయంలో చికిత్స అందిస్తే సమస్యను తగ్గించవచ్చునన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మధుసూదన్, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి సునీల్, డిఎల్ ఏ టి ఓ డాక్టర్ గాయత్రి, జిల్లా ఏపీ డెమియాలజిస్ట్ బాలాజీ నాయక్, డిప్యూటీ డెమో సుబ్రహ్మణ్యం తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది, పుట్టపర్తి అర్బన్ ఆరోగ్య సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో
# నిధుల వరద



**- రూ.2066.94 లక్షల పనులకు ప్రభుత్వం ఆమోదం**
**- దెబ్బతిన్న రహదారులకు రూ.410 లక్షలు నిధులు**
**- గ్రామాలకు మెరుగైన సౌకర్యం కల్పించడమే కూటమి ధ్యేయం: మంత్రి సత్య కుమార్ యాదవ్**

శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం నియోజకవర్గానికి నిధుల వరద పారుతోంది. రహదారి సదుపాయాలను మెరుగుపరచడం మరియు దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరించడం కోసం నిధులు వెచ్చించనున్నారు. ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని రహదారుల అభివృద్ధికి ఇప్పటివరకు మొత్తం రూ.2066.94 లక్షల విలువైన పనులు మంజూరు చేయబడగా, అందులో భాగంగా తీవ్రంగా దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తుల కోసం రూ.410 లక్షల విలువైన బ్యాడ్ లీ డామేజ్డ్ రోడ్స్ పనులు కూడా మంజూరు చేయబడ్డాయని మంత్రి కార్యాలయం వెల్లడించింది. మంత్రి కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం ధర్మవరం నియోజకవర్గంలోని పలు ముఖ్య రహదారులపై ఇప్పటికే మరమ్మత్తులు, ప్యాచ్‌వర్క్‌లు మరియు అభివృద్ధి పనులు చేపట్టబడ్డాయి. వాటిలో ముఖ్యంగా.... దామజిపల్లి -- తాడిపత్రి రోడ్ : కిమీ 28/500 నుండి 29/0 మరియు 34/0 నుండి 34/4 వరకు అత్యవసర మరమ్మత్తులు, కొడూరు -- ధర్మవరం రోడ్ : కీ మీ 59/6 నుండి 61/0 వరకు దెబ్బతిన్న రైడింగ్ సర్ఫేస్ మరమ్మత్తులు, ధర్మవరం -- కల్యాణదుర్గం రోడ్ : కి మీ 0/0 నుండి 4/4 వరకు రహదారి మరమ్మత్తులు, మాల్యవంతం -- పర్ణపల్లి రోడ్ : కీ మీ 25/0 నుండి 28/3 వరకు మరమ్మత్తులు, అనంతపురం -- కదిరి రోడ్ (రామాపురం, మర్రిమాకులపల్లి మార్గంగా) : కిమీ 13/0 నుండి 17/250 వరకు రహదారి మరమ్మత్తులు, ధర్మవరం -- కల్యాణదుర్గం రోడ్ : కిమీ 5/6 నుండి 9/0 వరకు ప్యాచ్ వర్క్ పనులు, కొడూరు -- ధర్మవరం రోడ్ : కిమీ 47/0 నుండి 49/6 మరియు 54/2 నుండి 57/2 వరకు రహదారి ప్యాచ్ వర్క్, దామజిపల్లి -- తాడిపత్రి రోడ్ :కి మీ 10/0 నుండి 11/4, 15/6 నుండి 16/2, 17/4 నుండి 18/0 మరియు 18/3 నుండి 6 వరకు ప్యాచ్ వర్క్, చిల్లకొండయ్య పల్లి -- రామాపురం రోడ్ : కిమీ 0/0 నుండి 3/0 వరకు ప్యాచ్ వర్క్, రాళ్ల అనంతపురం -- కొడవండపల్లి ( గంగిరెడ్డి పల్లి మార్గంగా) రోడ్ : కిమీ 2/0 నుండి 4/0 మరియు 4/0 నుండి 9/0 వరకు మరమ్మత్తులు మరియు ప్యాచ్ వర్క్, సంకేపల్లి -- కృష్ణాపురం రోడ్ : కిమీ 4/6 నుండి 5/0 వరకు ప్యాచ్ వర్క్, ముదిగుబ్బ -- చిన్నకొట్ల రోడ్ : కిమీ 19/4 నుండి 19/8 వరకు ప్యాచ్ వర్క్, అదేవిధంగా రహదారులపై అడవిచెట్లు, పొదలు పెరిగి రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఆర్ అండ్ బీ ధర్మవరం, బత్తలపల్లి మరియు ముదిగుబ్బ సెక్షన్ల పరిధిలో జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా చేపట్టినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఇకపోతే నియోజకవర్గంలో మరిన్ని కీలక రహదారి అభివృద్ధి పనులు కూడా చేపట్టడానికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొంది. వాటిలో ముఖ్యంగా.. సంజీవపురం -- వెంకటగారిపల్లి (లింగారెడ్డిపల్లి మార్గంగా) రోడ్ : కీ మీ 0/0 నుండి 2/0 వరకు అభివృద్ధి పనులు, ముఖాపురం నుండి ఎన్ఎచ్-44 (కమిరెడ్డిపల్లి, కట్టకిందపల్లి, ముచ్చురామి మార్గంగా) : కిమీ 0/0 నుండి 2/0 మరియు 4/6 నుండి 7/0 వరకు రహదారి అభివృద్ధి పనులు, మాల్యవంతం -- పార్నపల్లి రోడ్ : కిమీ 25/0 నుండి 28/350 వరకు అభివృద్ధి పనులు, ధర్మవరం -- కృష్ణాపురం రోడ్ : కిమీ 0/0 నుండి 3/4 వరకు అభివృద్ధి పనులు, చిల్లకొండయ్యపల్లి -- రామాపురం (కునుకుంట్ల మార్గంగా) రోడ్ : కిమీ 0/0 నుండి 8/670 వరకు అభివృద్ధి పనులు, ధర్మవరం -- కల్యాణదుర్గం రోడ్ : కిమీ0/0 నుండి 1/0 మరియు 1/2 నుండి 6/8 వరకు అభివృద్ధి పనులు, కొడూరు -- ధర్మవరం రోడ్ : కిమీ 54/0 నుండి 59/6 వరకు అభివృద్ధి పనులు, అనంతపురం -- కదిరి రోడ్ : కిమీ 0/0 నుండి 6/6 మరియు 11/8 నుండి 17/250 వరకు అభివృద్ధి పనులు, ధర్మవరం -- ధర్మపురి రోడ్ : కిమీ 0/0 నుండి 4/4 వరకు అభివృద్ధి పనులు, దామజిపల్లి -- తాడిపత్రి రోడ్ : కిమీ 9/0 నుండి 12/4 మరియు 27/0 నుండి 29/0 వరకు అభివృద్ధి పనులు, ఈ పనులు పూర్తయిన తర్వాత ధర్మవరం నియోజకవర్గంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడనున్నాయని మంత్రి కార్యాలయం పేర్కొంది. రహదారుల అభివృద్ధికి ఈ స్థాయిలో నిధులు రావడం మంత్రి దూరదృష్టి, ప్రత్యేక చొరవ మరియు నిరంతర కృషి ఫలితమే అని పేర్కొంది.

## చెన్నేకొత్తపల్లిలో ఆర్ఎంపీ కేంద్రాలు, ప్రైవేటు ల్యాబ్‌లపై ఆకస్మిక దాడులు

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: వైద్యాధికారి రవి నాయక్ హెచ్చరిక**



**చెన్నేకొత్తపల్లి (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఎన్.ఎస్. గేట్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో పలు ఆర్ఎంపీ ప్రథమ చికిత్స కేంద్రాలు మరియు ప్రైవేటు ల్యాబ్‌లను తనిఖీ చేశారు.

**ప్రధాన అంశాలు: తనిఖీలు:** మొత్తం 10 ఆర్ఎంపీ కేంద్రాలు మరియు పలు ప్రైవేటు ల్యాబ్‌లలో సోదాలు నిర్వహించారు.

నోటీసుల జారీ: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న 10 ఆర్ఎంపీ కేంద్రాలకు మరియు ఒక ప్రైవేటు ల్యాబ్‌కు అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

**హెచ్చరిక:** అర్హత లేకుండా క్లినిక్‌లు నిర్వహించడం, నిబంధనలు అతిక్రమించి వైద్యం చేయడం చట్టరీత్యా నేరమని వైద్యాధికారి రవి నాయక్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ ఆకస్మిక దాడుల్లో డిప్యూటీ హెచ్.ఈ.ఓ చంద్ర నాయక్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉషోదయ పాఠశాలలో
# ఘనంగా సరస్వతి పూజ

**- సరస్వతి మాత ఆశీస్సులు విద్యార్థులకు పుష్కలంగా ఉండాలి**
**- పాఠశాల కరస్పాండెంట్ చాంద్ బాషా**




**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలోని కొత్తపేటలోగల ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శుక్రవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులచే ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చాంద్ భాషా, డైరెక్టర్లు డాక్టర్ సుబ్బారావు, పోలా ప్రభాకర్, ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ప్రతి పాఠశాలలోనూ 10వ తరగతి విద్యార్థులు పరీక్షకు వెళ్లే ముందు సరస్వతి మాతను కొలుస్తుంటారు. ఈ నెల 16 వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహిస్తుండగా చదువుల తల్లి సరస్వతి మాత ఆశీర్వాదం కోసం ప్రార్థిస్తుంటారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులంతా పరీక్షలు రాసిన తర్వాత ఆ పాఠశాలకు దూరం కావడంతో పాటు కలసి మెలసి ఉన్న వారంతా విడిపోనున్నారు. సుదీర్ఘకాలం కలిసిమెలిసి పాఠశాలలో చదువుకొని పరీక్షల అనంతరం ఉన్నత చదువులకు వెళ్లే పరిస్థితి ఉంటుంది.

## ముస్లిం సోదరులకు విందు

**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహల్ మండలం దర్గా, హోన్నూరు గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా మసీదులో విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు విందు శుక్రవారం కెపి కుటుంబం ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు నెలరోజుల పాటు మసీదులో నమాజ్ చదవడంతో వారు ఒక పొద్దు ఉండడం వల్ల తాను విందు ఏర్పాటు చేశానని కేపీ వండ్రప్ప కుమారుడు కెపి వన్నూరు స్వామి విందు ఇచ్చానన్నారు. దాదాపు 120మందికి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షఫీ, శర్మాస్ వలి, మహబూబ్ సాబ్, నబి సాబ్, ముల్లా బషీర్, కమల్, జాకీర్, బాబు, శర్మాస్ వలి, ఎం.సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి.జిల్లా కలెక్టర్ శ్రీ శ్యామ్ ప్రసాద్ శుక్రవారం కొత్త చెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి ని వ్యక్తం చేశారు. డిఐఈఓ ఆఫీస్ నుండి వివిధ కళాశాలలో జరుగుతున్న పరీక్షలను, సి సి కెమెరాల లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పరిశీలించారు.ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ తో కలిసి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 42 పరీక్ష కేంద్రాల యందు పరీక్షలు జరిగాయి. ద్వితీయ సంవత్సర జనరల్ విద్యార్థులకు జువాలజీ పేపర్ 2, ఎకనామిక్స్ పేపర్ 2, ఒకేషనల్ విద్యార్థులకు ఒకేషనల్ పేపర్ 3 పరీక్ష జరిగింది. జనరల్ విద్యార్థులలో 5972మందికి గాను 5727 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 245 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 1293 మందికి గాను 1233 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 60 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా మొత్తం మీద 7265 మంది విద్యార్థులకు గాను 6960 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.305 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు, కస్టోడియన్ లు జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.



# ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత

**అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో విజయవాడ దుర్గమ్మ అమ్మవారి దర్శనం**
**క్లస్టర్ ఇన్‌ఛార్జిలతో కలిసి భోజనం చేస్తూ సందడిగా గడిపిన ఎమ్మెల్యే సునీత**

**రామగిరి మేజర్ న్యూస్ :** విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి క్షేత్రంలో జరుగుతున్న కుంభాభిషేక మహోత్సవాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ప్రతి 12సంవత్సరాలకు ఒకసారి 3రోజులపాటు ఇంద్రకీలాద్రిపై నిర్వహించే కుంభాభిషేక మహోత్సవాల సందర్భంగా ఆమె దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. రాప్తాడు నియోజకవర్గ నాయకులతో కలసి ఆలయానికి వెళ్లగా అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించాను. వేద పండితులు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. అమ్మవారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత అనంతపురం రూరల్ మండల క్లస్టర్ ఇన్ ఛార్జి రాగే మురళి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ నాయకులతో కలిసి భోజనం చేస్తూ.. వారితో సందడిగా గడిపారు.



# ముగ్గురు మహిళా దొంగలు అరెస్ట్

**రూ.5,65,000 విలువగల బంగారుఆభరణాలు స్వాధీనం**

**– డిఎస్పి శివన్నారాయణ స్వామి**



**కదిరి, మేజర్ న్యూస్:** ఏపీ ఆర్టీసీ బస్టాం డ్ లో గత ఐదు నెలల కాలంలో వరుసగా చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు మహిళలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ శివన్నారాయణ స్వామి తెలిపారు. డి.ఎస్.పి వివరాల మేరకు పర్సులు, బంగారు ఆభరణాలు దొంగతనాలపై కదిరి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి పర్యవేక్షణలో పట్టణ సి ఐ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు బాబ్జాన్, ఉమెన్ ఎస్సై భువనేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ జాకీర్ హుస్సేన్, కానిస్టేబుల్ శివ శంకర్ రెడ్డి లతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. శుక్రవారం కదిరి బస్టాండ్ నందు గస్తి నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు మహిళలను పోలీసులు విచారించగా వారు పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ లోని చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన మల్లెల గంగా, దేవరకొండ అంజలి, సోమందేపల్లి టౌన్ కు చెందిన కాల్వపల్లి భూదేవిలను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సులు ఎక్కే సమయంలో వారి దృష్టి మళ్లించి పర్సులు నగదు బంగారు ఆభరణాలు చోరీలకు పాల్పడుతున్నట్లు ముగ్గురు మహిళలు ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. ముద్దాయిల నుంచి 59.5 గ్రాముల బంగారం, రూ.75000 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వీరిపై బిఎన్ఎస్ చట్టం కింద అరెస్టు చేసినట్లు డీఎస్పీ వివరించారు. ప్రతి ప్రదేశాలలో ప్రయాణికులు నగదు,విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి, సీఐ నారాయణరెడ్డిలు ప్రయాణికులను కోరారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్లకు 8న ప్రవేశ పరీక్ష

**– ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే. జయలక్ష్మి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 16 అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుండి 10 వ తరగతులలో మిగులు సీట్లకు 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 8న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6,7 తరగతుల విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు, 8,9,10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడున్నర గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని ఆమె తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు గంట ముందే చేరుకోవాలని సూచించారు. రాష్ట్ర గురుకుల సెక్రెటరీ ఆదేశాలు మేరకు విద్యార్థుల హాల్ టికెట్ లో ఏ పరీక్ష కేంద్రం కేటాయిస్తారో... ఆ పరీక్ష కేంద్రంలోని పరీక్షకు అనుమతి ఇస్తారని కోఆర్డినేటర్ తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థుల హాల్ టికెట్లను ఆన్లైన్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష సంబంధించి ఏదైనా సమాచారం కావాలంటే హెల్ప్ డెస్క్ నెంబర్ : 9949354106, 9440949528, 9010223222 కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

# ముంచుకొస్తున్న వేసవి..గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** వేసవికాలం ముంచుకొస్తున్న తరుణంలో బోరు బావులలో గణనీయంగా మంచినీటి శాతం తగ్గిపోతుంది. ఈ తరుణంలో ప్రజలకు మంచినీటి ఎద్దడి నెలకొనకుండా చర్యలు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మండలంలోని పంచాయతీలలో సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడానికి చర్యలు చేపట్టాలని మండల వాసులు పేర్కొంటున్నారు. అసలే ఎండాకాలం కావడంతో త్రాగునీరు సమస్య రాకుండా పరిష్కరించేందుకు అధికారులతో కలిసి గ్రామ స్థాయిలో పర్యటించి సమస్య పరిష్కరించేందుకు ఆదిలోనే గుర్తించి నివారణ చర్యలు చేపడితే బావుంటుందన్న ఆలోచన ప్రజల్లో అర్థమవుతుంది. ఏడాది వర్షాలు సైతం సక్రమంగా కురవకపోవడంతో నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొం టున్నారు. ఇప్పటికే ఎండలు మండుతున్నాయని, రైతుల బోరుబావుల సైతం నీటిమట్టం తగ్గి పంటలు కూడా ఎండి పోతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ముందస్తు చర్యలు చేపట్టడం ఎంతో శ్రేయస్కరం ఉంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రుద్రంపల్లిలో మట్కా బీటర్లు అరెస్ట్ రూ.10,400 స్వాధీనం



**కుందుర్పి (మేజర్ న్యూస్):** మండలపరిధిలోని రుద్రంపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న సమాచారాన్ని అనుకున్న కుందుర్పిఎస్ఐ మహేష్ శుక్రవారం తన సిబ్బందితో దాడిచేసి ముగ్గురు వ్యక్తుల్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని వారి నుండి పదివేలనాలుగు వందల రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని,వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కిరాణా దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయిలోని కొత్తచెరువు మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి జూనియర్ ప్రభుత్వ కళాశాల ఎదురుగా ఉన్న ఒక కిరాణా దుకాణాన్ని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



ఆకస్మికంగా తనిఖీ చేశారు. గంజాయి, గుట్కా, ఖైనీ వంటి నిషేధిత ఉత్పత్తులను విక్రయించడం చట్ట విరుద్ధమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పదార్థాల విక్రయాన్ని నిషేధించిందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, గుట్కా, ఖైనీ నిషేధిత ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో ఇలాంటి పదార్థాల విక్రయాన్ని పూర్తిగా అరికట్టాలని అధికారులకు సూచించారు.

# ముద్దాయి అరెస్ట్



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని కుమ్మరోళ్లపల్లి గ్రామం పురాతన శ్రీరాముడి ఆలయం వద్ద సిమెంట్ తో తయారు చేయబడిన హనుమంతుడు, గరుత్మంతుడు స్వామి విగ్రహ ప్రతిమలు ధ్వంసం చేసిన మూర్తి పల్లికి చెందిన కుంచ పు వెంకటేష్ ను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. సిఐ నారాయణరెడ్డి తెలి పిన మేరకు మాట్లాడుతూ ముద్దాయి ఉద్దేశపూర్వకంగానే ఈ నెల 4వ తేదీ రాత్రి 10:30 గుడి వద్దకు వెళ్లి తన పని వేరే వారికి అప్పగించారని కోపంతో అక్కడ ఉన్న సిమెంట్ తో తయారు చేయబడిన విగ్రహ ప్రతిమలను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. గతంలో ఆలయ నిర్మాణం కోసం చేసిన పనికి డబ్బులు ఇవ్వలేదని తనను కాదని మరొకరికి పని అప్పగించారని, అక్కసుతో విగ్రహాలు ధ్వంసం చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్ పంపడం జరుగుతుం దని సీఐ పేర్కొన్నారు.

# కష్టమైనా ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించండి

**ఎం ఈ ఓ కృష్ణమూర్తి రాజు**

**అగలి మేజర్ న్యూస్:** విద్యార్థులు ఎంతటి అంశాన్నైనా ఇష్టపడి చదివితే అది సులభంగా మీ మదిలోకి వెళుతుందని ఎం ఇ ఓ 1 కృష్ణమూర్ధి రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విజ్ఞానభారతి పాఠశాలలో జరిగిన సరస్వతి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ



సందర్భగా ఆయన విద్యార్థులకు బాగా చదివి మీ భవిష్యత్ కు మంచి పునాది వేసుకోవాలని విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు బాగా ఆకట్టుకొన్నాయి.



# సిలాట్‌లో అద్భుత విజయాలతో అదరగొడుతున్న చిన్నారులు



హిందూపురం
అర్బన్ మేజర్ న్యూస్:

- సిలాట్ యువ రాణులు సత్యసాయి చిన్నారులు
- పట్టుదలతో పతకాలు సాధించిన సానియా,మదీహా
- రాణించిన రుచిత
- ఘనత సాధించిన గౌతమి

సత్యసాయి చిన్నారులు సిలాట్ యువ రాణులుగా మెరిసిన వేళ పెంకాక్ సిలాట్‌లో పట్టుదలగా ఆడి సత్యసాయి జిల్లా చిన్నారులు ఆకట్టుకున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఘన విజయాలు సాధించిన సానియా, రుచిత, గౌతమి, మదీహాలు తమ పట్టుదల, నైపుణ్యంతో అందరినీ ఆకర్షించారు. రాష్ట్ర, సౌత్ జోన్ స్థాయిలో పతకాలు సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. సానియా పట్టుదలతో పతకాన్ని సాధించి, తన విభాగంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. శిక్షణలో చూపిన క్రమశిక్షణ, పోటీలో ప్రదర్శించిన ధైర్యం అందరినీ ఆశ్చర్యపరిచాయి.

ఆమె విజయం సత్యసాయి చిన్నారులకు మరింత ప్రేరణగా మారింది.అదే విధంగా రుచిత రాణించి, తన కీర్తిని పెంచుకుంది. ఆమె సిలాట్ నైపుణ్యం, వేగవంతమైన కదలికలు పోటీదారులను ఆశ్చర్యపరిచాయి. రుచిత విజయం గ్రామీణ ప్రాంతాల చిన్నారులకు చేస్తోంది.గౌతమి కూడా గౌరవాన్ని నిలబెట్టి, మెడల్స్‌తో సత్యసాయి జిల్లా పేరును చిరస్థాయిగా నాటింది. మదీహ భాను ఆమె స్థిరత్వం, ధైర్యం ప్రత్యేకంగా ప్రశంసించబడ్డాయి.ఈ విజయాలు సత్యసాయి జిల్లా సిలాట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ శిక్షణ, స్థానిక కోచ్ ల మద్దతుతో


కోచ్ ఎన్ ఆర్ ప్రవీణ్ కుమార్




సాధ్యమైనవి. చిన్నారులు ఇలాంటి విజయాలు సాధించాలని అభ్యాసకులు ఆకాంక్షిస్తున్నారు. నెల్లూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో, కేరళం రాష్ట్ర అలెపి లో జరిగిన సౌత్ జోన్ లో రాణించి గుజరాత్ రాష్ట్రం వడోదర లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

కోచ్ ఎన్ ఆర్ ప్రవీణ్ కుమార్ వద్ద శిక్షణ పొందిన వీరు అస్మిత ఖేలో ఇండియా పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి విజయాలు సాధించిన క్రీడాకారిణి లను రాష్ట్ర పెంకాక్ సిలాట్ సి ఈ ఓ మనోజ్ సాయి, కార్యదర్శి భరద్వాజ రెడ్డి లు అభినందించారు, జాతీయ స్థాయి లో మంచి పేరు తేవాలని ఎల్ ఆర్ జి ప్రిన్సిపాల్ సుధ, కె జి బీ వి ఎస్ ఓ మాధవి, పీ ఇ టి సావిత్రి వారి పాఠశాల లో విద్యార్థులను అభినందించారు, ఈ కార్యక్రమంలో జిల్లా పెంకాక్ సిలాట్ సెక్రటరీ జనార్దన్ రెడ్డి, ట్రెజరర్ రియాజ్ భాష, బాబా ఫక్రోద్దీన్ లు అభినందనలు తెలియజేశారు. క్రీడాకారులకు దాతల సహకారం అవసరం, జాతీయ స్థాయి క్రీడల లో రాణిస్తున్న విద్యార్థులకు దాతలు సహాయం అందిస్తే మంచి ఫలితాలు వస్తాయి.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



## రాష్ట్ర స్థాయి సాట్ పరీక్షల ఫలితాలలో పాంచజన్య విద్యార్థుల ప్రభంజనం

**హిందూపురం మేజర్ న్యూస్ :-** స్థానిక పట్టణంలోని పాంచజన్య పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాట్ పరీక్షల్లో 9 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పి.ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో జనవరి 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా శాట్ పరీక్షలు 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు 125 పాఠశాలలకు గాను15000 మంది విద్యార్థులు పోటీ పరీక్షలో హాజరైనారు. ఇందులో మా పాఠశాల విద్యార్థులు 9 మంది రాష్ట్రస్థాయిలో మూడు లోపు ర్యాంకులు సాధించి ఎవరు ఇంతవరకు సాధించని స్థాయిలో చెక్కుచెదరని రికార్డును సాధించినారని, ఇన్ని ర్యాంకులు సాధించడానికి ప్రధాన కారణం మా పాఠశాలలో ప్రత్యేకంచి పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వరు. ప్రతిరోజు పాఠ్యాంశాలతో పాటుగా పోటీ పరీక్షలను ఎలా రాయాలో ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తూ ఉంటారు. మా విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో సహకరిస్తూ ఉంటారు. నిరంతర శ్రమ, సమయపాలన, అకుంఠిత దీక్ష, పట్టుదలగా చదవడం, యాజమాన్యం విద్యార్థులకు ఇస్తున్న ప్రత్యేక శిక్షణ అని తెలియజేస్తూ ర్యాంకు సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఈ పరీక్ష ను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించిన సుగుణ ని ప్రశంసిస్తూ విద్యార్థులు వివరాలను పత్రికా ముఖంగా వెల్లడించారు. ఎన్. సుప్రియ 4వ తరగతి మొదటి ర్యాంకు, కె. బషీర్ 4వ తరగతి మూడవ ర్యాంకు, ఎం. సాయి కృష్ణ 5వ తరగతి రెండవ ర్యాంకు, ఎస్. ఫైజా హర్మేన్ 5వ తరగతి రెండవ ర్యాంకు, జి. ప్రత్యూష 5వ తరగతి రెండవ ర్యాంకు, ఎస్. ఫైజా అంజూమ్ 6వ తరగతి మూడవ ర్యాంకు, ఎన్.హర్షిత 7వ తరగతి మూడవ ర్యాంకు, ఎం .డి. హాదియా హర్మోయిన్ మూడవ ర్యాంకు, ఎం. అర్ఫా 9వ తరగతి మూడవ ర్యాంకు సాధించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నంద కుమార్ , గాయత్రీ , భాస్కర్ , సూపరిండెంట్ విజయాంధ్ర, శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాయదుర్గం ఇన్‌చార్జి తహశీల్దార్ బ్రహ్మయ్య

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం ఇంచార్జి తహసీల్దార్ గా కణేకల్లు తహసీల్దార్ ఎస్. బ్రహ్మయ్య శు క్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డీటీ శ్యాంరాయ్ ఆర్ఐ రామాంజినేయులు, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఈడీటీ సుజాత, మండల సర్వేయర్ తో పాటు వీఆర్ఓ లు , సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ జి.నాగరాజు కోనేరు రంగారావు కమిటీ డిప్యూటి కలెక్టర్ గా కడప జిల్లాకు పదోన్నతిపై బదిలీ అయ్యారు.

## సామాన్యులపై ఎంపీడీవో నిర్లక్ష్యమా.. లేక అధికార అహంకారమా ?




**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలంలో సామాన్య ప్రజలు అధికారుల వద్ద పనులు చేయించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నపాటి సంతకం కోసం కూడా పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు బాధితులు వాపోతున్నారు. చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీ పరిధిలోని మొరంపల్లి గ్రామానికి చెందిన ప్రతాపరెడ్డి అనే వ్యక్తి తన ఆధార్ కార్డు, ఓటర్ కార్డులో పేరులో తేడా ఉండటంతో దాన్ని సరిచేసుకోవడానికి మండల అభివృద్ధి అధికారిని (ఎంపీడీవో) సంప్రదించాడు. సంబంధిత ప్రక్రియ కోసం ఎంపీడీవో సంతకం అవసరమని తెలియడంతో కార్యాలయానికి పలుమార్లు వెళ్లినప్పటికీ, అతనికి సరైన స్పందన లభించలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.ప్రతాపరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, సంతకం కోసం కార్యాలయానికి వెళ్లిన ప్రతీసారి “అరగంట తర్వాత రా”, “కొంచెం తర్వాత రా” అంటూ పంపించారని ఆరోపించాడు. అంతేకాకుండా “నీకోసమే నేను ఆఫీసు పెట్టుకున్నానా?” అంటూ ఎద్దేవా చేసినట్లుగా కూడా పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు ఆయన చెప్పాడు.

### సంతకం కోసం కార్యాలయం చుట్టూ పడిగాపులు

ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలు అందించేందుకే ఉన్నప్పటికీ, కొంతమంది అధికారుల తీరుతో సామాన్యులు అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు. చిన్నపాటి సమస్య పరిష్కారానికి కూడా రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడితే ప్రజలలో ప్రభుత్వంపై నమ్మకం దెబ్బతింటుందని అంటున్నారు.

ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# జీతాలు చెల్లించాలని రిలే నిరాహార దీక్షలు

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి మున్సిపల్ పరిధిలోని పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్ కు పెండింగ్ లో ఉన్న 12 నెలల జీతాలు ఇవ్వాలని స్కూల్ ఆయా, స్వీపర్స్ ను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ పాఠశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు మాట్లాడుతూ కదిరి మున్సిపల్ పరిధిలోని పాఠశా లల్లో స్వీపర్సుగా, ఆయాలు గా పని చేస్తున్న మహిళలకు 2024 ఫిబ్రవరి నుం చి 2025 ఫిబ్రవరి వరకు జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. వీరికిచ్చే ఆరు వేలు, నాలుగు వేల రూపాయల జీతం కూడా ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు, విద్యాశాఖాధికారులు ఒకరి మీద ఒకరు వేసుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కదిరిలో శానిటేషన్ ఆయాలను తొలగించడం అన్యాయమన్నారు. ఇప్పటి వరకు స్వీపర్లుగా, ఆయాలుగా పని చేస్తున్న వారిని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు స్పందించి స్వీపర్స్ పెండింగ్ జీతాలు తక్షణమే ఇవ్వాలని లేని పక్షంలో నిరాహార దీక్షలు కొనసాగి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ ఇందిరమ్మ, షాహిస్తా, కుళ్లాయమ్మ, చంద్ర కళ, ప్యారీజాన్ సిఐటియు జిల్లా కార్యదర్శులు సాంబశివ, బాబ్జాన్, పట్టణ నాయకులు ముస్తాక్, కృష్ణ నాయక్, సుధాకర్ రెడ్డి, తది తరులు పాల్గొన్నారు.




# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం మోరుబాగల్ మాజీ ఎంపీటీసీ టిడిపి సీనియర్ నాయకులు శ్రీ పురుషోత్తం కుమార్తె వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ డి శ్రీనివాస్ మూర్తి కొంకల్లు డాక్టర్ కృష్ణమూర్తి రాళ్లపల్లి ఎక్స్ సర్పంచ్ లక్ష్మీనారాయణ, డాక్టర్ కృష్ణమూర్తి, ఎక్స్ వైస్ ఎంపీపీ రాజేంద్ర, ఎక్స్ ఎంపిటిసి భోజరాజు, ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షుడు వైస్ హనుమంతరాయప్ప నాయకులు వివాహ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**నల్లమాడ, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టం ఆర్ టి ఈ యాక్టు ప్రకారం ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో 25 శాతం ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని నల్లమాడ మండల విద్యాశాఖ అధికారి వేమనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీలోగా దరఖాస్తు కు ఈ అవకాశం ఉందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## గృహప్రవేశం కార్యక్రమం..

### - పాల్గొన్న మడకశిర సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం గునే మోరుబాగల్ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు వార్డు మెంబర్ రంగనాధ్ నూతన శ్రీ శివరంగ నిలయం గృహప్రవేశం కార్యక్రమం వారి స్వగ్రామం గునే మోరుబాగల్ గ్రామం నందు బంధువులు సమక్షంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎస్ ఎల్ ఈరలకప్ప జిల్లా కార్యదర్శి జి బి శివకుమార్ హాజరయ్యారు రంగనాధ్ కుటుంబం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. అనంతరం రంగనాథ్ కుటుంబ సభ్యులు ఎస్ ఎల్ ఈరలక్కప్ప జి బి శివకుమార్ లకు పూలమాల శాలువాలతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మాజీ డీలర్ నాగరాజు, మోరుబాగల్ పంచాయతీ అధ్యక్షులు రామకృష్ణ హెగ్డే, యంజారప్ప, కృష్ణప్ప స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న ఆర్ ఎంపీలపై చర్యలు తీసుకోరా? : సిపిఐ

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ఎటువంటి విద్యార్హతలు లేకుండా ఆర్ఎంపీ సర్టిఫికెట్లు పెట్టు కొని తెలిసీ తెలియని వైద్యం చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ ఎంపీలపై ప్రభుత్వం, జిల్లా వైద్య శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని సిపిఐ మండల కార్యదర్శి రాజారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర్య నారాయణ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎంపీల నిర్లక్ష్యానికి ఇంకా ఎంత మంది బలి కావాలని ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాలుగా ఆర్ఎంపీల నిర్లక్ష్యానికి ఇద్దరు మృతి చెందగా, మరెంతో మంది తీవ్ర అస్వస్థత కు గురై ప్రాణాలు మీదకు తెచ్చుకున్నారని తెలిపారు. జనవరి నెలలో ఒక ఆర్ఎంపి నిర్లక్ష్యానికి చంద్ర అనే వ్యక్తి చావుకు అంచుల వరకు వెళ్లి, బెంగళూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో సుమారు రూ. 10 లక్షలు ఖర్చు చేసి ప్రాణాలతో బయటపడ్డాడని వివరించారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే ఇవ్వాలనే నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంతో ఆర్ఎంపీలు ఇష్టా రాజ్యంగా సూది మందులు వేయడం, సెలైన్ బాటిళ్లు పెట్టడం వంటి చర్యలు చేపడుతూ ప్రజలను ఆర్థికంగా దోచుకోవడమే కాకుండా వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. నిబంధనలు ఉల్లంఘించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేదం టే ప్రజా సంఘాలతో కలిసి మండలం లో తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



# ఐదుమంది రైతులకు భూమిపై హక్కులు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా కేంద్రంలో కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ సమావేశంలో మండల పరిధిలోని 11 మంది రైతుల సమస్యలపై అర్జీ పెట్టుకున్నారు. వారిలో 5 మంది రైతులకు హక్కులు పొందుటకు అవకాశం కల్పించారని తాసిల్దార్ దేవేంద్ర నాయక్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వీకుల కాలం నుండి సాగు చేసుకుంటున్న భూములు పై హక్కులు వారికి అవకాశం కల్పించాలని సూచించారు. మద్రి కొమ్మ దిన్నె గ్రామంలో ఒకరికి వెలిచేలముల గ్రామంలో ఇద్దరికీ రెడ్డివారిపల్లిఒకరికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. రీ సర్వే కార్యక్రమంలో రీ సర్వే కార్యక్రమంలో రైతులు అందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా కొన్ని సంవత్సరాల నుంచి భూ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, రెవెన్యూ క్లినిక్ ద్వారా మా సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, తాసిల్దార్ దేవేంద్ర నాయకులకు బాధిత రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆటో నగర్‌లో నూతన సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలకు భూమి పూజ...

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు మునిసిపాలిటీ పరిధిలో ఆటో నగర్ నందు క్రొత్త రోడ్డు కాలువల కోసం నేడు మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర బాలాజీ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైన 92.50 కోట్ల రూపాయలలో రెండు కోట్ల రూపాయలతో క్రొత్త రోడ్లు కాలువలు నిర్మాణం చేపడుతున్నామని, ఎన్నో సంవత్సరాల నుండి వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఇక నుండి తొలగిపోతాయని, మన బాలయ్య హిందూపురం యొక్క రూపురేఖలు మార్చి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాడని, రాష్ట్రంలోనే హిందూపురం అభివృద్ధిలో ముందంజు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డ్ కౌన్సిలర్ రహమత్ బీ, కౌన్సిలర్ సునీత వెంకటేష్ రెడ్డి, టిడిపిమాజీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, మాజీ మునిసిపల్ ఛైర్మన్ జే.వి.ఎస్. అనిల్, టీడీపీ నాయకులు వెంకటేష్ రెడ్డి, ఆదిల్, ముస్తఫా, ఫాజిల్, జబిఉల్లా, మహబూబ్ బాషా, మునిసిపల్ డి.ఈ.ఈ. వాణి, ఏ.ఈ. రాజేంద్ర, సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**పరిగి న్యూస్:** పరిగి మండలం గొల్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులకు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మరియు తల్లిదండ్రులకు సురక్షిత మాతృత్వం ప్రాముఖ్యతపై వివరించారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, పోషకాహారం తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన పథకం గురించి వివరించి, అర్హులైన గర్భిణీ స్త్రీలు బాలింతలు తప్పనిసరిగా నమోదు చేసుకొని ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఇన్ సర్వీస్ టీచర్స్ కు టెట్ నుండి మినహాయించాలి

– 10న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

– ఏపీటీఎఫ్ పోస్టర్లు విడుదల



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం పోస్టర్లు విడుదల చేశారు. విద్యా హక్కు చట్టాన్ని ఆధారంగా చేసుకొని సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు టెట్ లో ఉత్తీర్ణులు కావాలని గౌరవ సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. రెండు సంవత్సరాల లోపు ఉత్తీర్ణులు కాని వారిని ఉద్యోగాల నుండి తొలగించాలని తీర్పులో పేర్కొన్నారు. ఇరవై, ముప్పై సంవత్సరాలు సర్వీస్ చేసిన ఉపాధ్యాయులు ఇప్పుడు టెట్ పరీక్ష పాస్ కావాలనే నిబంధన విధించడం సరియైనది కాదు కావున ఈ తీర్పు రావడానికి మూలమైన విద్యాహక్కు చట్టాన్ని పార్లమెంట్ లో సవరించాలని, టెట్ నోటిఫికేషన్ రాకముందు ఎంపికైన ఉపాధ్యాయులకు మినాయింపు ఇవ్వాలని, పదోన్నతులు పొందడానికి టెట్ ఉత్తీర్ణత సాదించాలనే నిబంధన ను తొలగించాలని డిమాండ్ చేస్తూ మార్చి 10 వ తేదీన డిల్లీలో జంతరమంతర దగ్గర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోస్టర్లను విడుదల చేసారు ఈ ధర్నా కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు బలరాముడు, రవీంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ వాసుకుమార్, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు శంకర నారాయణ, హేమంత్ కుమార్, జిల్లా టెక్నికల్ కమిటీ సభ్యుడు యస్. పెద్ద ఓబిలేసు, ధర్మవరం మండల, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య, గోపి, అంజి నాయక్, కనగానపల్లి అధ్యక్షులు చంద్రశేఖర్, బయన్న, శ్రీనివాసులు,నాగప్ప, చెన్నుడు తదితరులు పాల్గొన్నారు.

## 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

-- డీఎల్ డీఓ నాగేశ్వర రావు వెల్లడి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో 8వ తేదీ ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎల్ డీఓ నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కొండన్నతో కలిసి శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మండల పరిషత్, మెప్మా, వెలుగు (ఐకేపీ) సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా నారాయణ రెడ్డి, వెలుగు ఏపీ గోవిందప్ప పాల్గొన్నారు.

# అమెరికా యుద్ధోన్మాది, ఇజ్రాయిల్ నరహంతక ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు

యునైటెడ్ జేఏసీ కన్వీనర్ సి జాఫర్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జుమ్మా నమాజ్ అనంతరం యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం ఈద్గా మసీదు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్ సి. జాఫర్, అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, దాదా గాంధీ, ముతవల్లిలా రాష్ట్ర అధ్యక్షులు ఏం షకీల్ షఫీ, డాక్టర్ గేయానంద్ మాట్లాడటం జరిగింది. అమెరికా ఇజ్రాయిల్, ఇరాన్ పైన దాడులను ఖండిస్తూ అంతర్జాతీయ చట్టాలను, ఐక్యరాజ్యసమితి ప్రాథమిక హక్కులను ఉల్లంఘన చేస్తూ ఏకపక్ష దాడులు చేస్తూ ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతుల్లా అలీ ఖమేనీ ని, ఆయన కుటుంబాన్ని, 40 మంది కమాండర్లను పొట్టన పెట్టుకున్నారు. ఇటీవల వెనిజులా అధ్యక్షుడు మధురోను ఆయన భార్యను, చమురుపై ఆధిపత్యం కోసం కిడ్నాప్ చేసి సైన్యాన్ని చంపి అమెరికాకు డ్రగ్స్ పంపుతున్నాడని నెపంతో అమెరికా న్యాయస్థానం ముందు నిలబెట్టడం జరిగింది. అదేవిధంగా ఇరాక్ లో రసాయన ఆయుధాలు ఉన్నాయని సద్దాం హుస్సేన్ ఉరి తీసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇజ్రాయిల్ నరహంతక ప్రభుత్వం హమాస్పై తిరుగుబాటు పేరుతో పలస్తీనియాళ్ళ పైన బాంబులు వేసి చిన్నపిల్లలను మహిళలను దారుణంగా చంపారు. హాస్పిటల్ పైన మారణ హోమం సృష్టించి 70 వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. ఖమేనేని చంపి తన అనుకూలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయతలపెట్టాడు. ఫిబ్రవరి 28 ఆయనను పొట్టన పెట్టుకున్న తర్వాత యుద్ధం మరింత తీవ్రతరమైంది. అమెరికా లక్ష్యం తలకిందులైంది. ఇరాన్ ప్రతిదాడులు చేస్తూ గల్ఫ్ దేశాలలో అమెరికా స్థావరాల పైన దాడులు చేస్తూ అమెరికాకు హెచ్చరిక చేయడం జరిగింది. అంతిమంగా యుద్ధం వల్ల పరిష్కారం కాదు. అమెరికా యుద్ధోన్మాది ఇజ్రాయిల్ నరహంతక ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ హెచ్చరిస్తూ ప్రతి ప్రతిఘటనకు పూనుకుంటున్నది. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు, ఫాదర్ ల్యాండ్ ఇజ్రాయిల్ బెంజిమెన్ నేతన్యా తో మాట్లాడి యుద్ధాన్ని ఆపించగలరని, గల్ఫ్ దేశాలలో కోటి మందికి పైనున్న వారిని భారతకు రప్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రిజ్వాన్, సైఫుల్ల బేగ్, తాజ్, ఇస్మాయిల్, శంషుద్దీన్, జావీద్, అల్లీపీరా, ఖాజా హుస్సేన్, హాజీపీరా, చాంద్ బాషా, ఐ ఎమ్ ఎమ్ మహబూబ్ బాషా, అవాజ్ వలి, మహమ్మద్ అలీ, జహంగీర్, ఖాజా, ముస్లిం ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. నమస్కారములతో సి. జాఫర్ కన్వీనర్ యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఖజీూజ) ఈ ప్రోగ్రామ్ను జయప్రదం చేసినందులకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను .



## వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గోవర్ధన్ రెడ్డికి ఘన సన్మానం

**మడకశిర, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా నియమితులైన వై సి గోవర్ధన్ రెడ్డి ని శుక్రవారం వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి ఎస్ఇసి సభ్యులు గోవర్ధన్ రెడ్డికి నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు వైఎస్సార్సీపీ పార్టీ జెండాను తన భుజాలపై మోస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైఎస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడుతూ పార్టీ గెలుపు కోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యుజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, మాజీ వక్కలిగ డైరెక్టర్ నాగరాజు గౌడ్, సీనియర్ నాయకులు మరువపల్లి రుద్రప్ప సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి

– బీఎస్పీ నాయకులు

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు మరియు గ్రామ సచివాలయాల ప్రాంగణాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించి తక్షణ చర్యలు చేపట్టాలని ఎస్సీ జనసంఘం బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీస్ సూపరిండెంట్ వినతిపత్రం సమర్పించారు. ఈ విగ్రహాలు కేవలం దళితులకే పరిమితం కాకుండా ప్రస్తుత ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, ఎమ్మార్వో ఆఫీసుల ప్రాంగణాల్లో కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసి విగ్రహాల పునఃప్రతిష్ట, సంరక్షణ, పర్యవేక్షణ వంటి చర్యలను నిర్వర్తించాలని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ విగ్రహాల ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన గౌర్ణమెంట్ ఆర్డర్స్ ఆధారంగా నిధులను వినియోగించవచ్చని సూచించారు జి .ఓ . నం.2, సోషల్ వెల్ఫేర్ శాఖ, తేది: 26-01-2013 -- ఎస్సీ ఎస్పీ నిధుల వినియోగం జి .ఓ .మ్స్ . నం.322, పంచాయతీ మరియు రూరల్ డెవలప్మెంట్ శాఖ, తేది: 13-08-2014 -- గ్రామ సచివాలయాల మరియు మండల కేంద్రాల అభివృద్ధి సాంస్కృతిక శాఖ / సామాజిక సంక్షేమ శాఖలు నిర్వహించే సాంస్కృతిక అభివృద్ధి నిధులు -- అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు అవగాహన, సమాజ స్ఫూర్తి మరియు పాల్గొన్న వారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన పెరుగుతుంది, యువతకు స్ఫూర్తి లభిస్తుంది మరియు సమాజంలో సమానత్వం, న్యాయం, గౌరవం వంటి సూత్రాలను అవగాహన చేయించవచ్చు. వినతిపత్రం సమర్పించిన తర్వాత సూపరడెంట్ సానుకూల స్పందన వ్యక్తం చేశారు. కార్యక్రమంలోదాసగానిపల్లి కుల్లాయప్ప, జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ జనసంగం మాల్యావంతం రామ్ ప్రసాద్, రాష్ట్ర ఇంచార్జి, సాకే వినయ్ కుమార్, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ధర్మవరం ఇంచార్జ్ గట్టు రామాంజినేయులు, రాష్ట్ర కార్యదర్శి, జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఓబుళయ్య తదితరులు పాల్గొన్నారు.



## కుంచిటిగ సంఘం డైరెక్టర్ల ఎన్నికలు ఏకగ్రీవం

**మడకశిర, మేజర్ న్యూస్:** మడకశిర మండల కుంచిటిగా సంఘం ఎన్నికలను శుక్రవారం స్టీరింగ్ కమిటీ సూచనల మేరకు స్థానిక పట్టణంలోని శ్రీ మెట్టు బండ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద కుంచిటిగా కులస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని టి డి పల్లి గ్రామానికి చెందిన మంజునాథ్,ఆర్ అనంతపురం గ్రామానికి చెందిన లక్ష్మి నరసే గౌడ్,హరేసముద్రం గ్రామానికి చెందిన నటరాజ్, దొడ్డేపల్లి గ్రామానికి చెందిన టైలర్ రమేష్ జక్కేపల్లి గ్రామానికి చెందిన గద్దం నరసే గౌడ్, కంబాలపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులను కులస్థుల అభిప్రాయం మేరకు మడకశిర మండల కుంచిటిగా సంఘం డైరెక్టర్లుగా 6 మంది సభ్యులను వారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు, కుంచిటిగా కులస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా ఉద్యోగుల క్రీడా సంబరాలు

**ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఎంతో అవసరం**
**-ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు మాధవ**
**ఉత్సాహంగా సాగిన 100 మీటర్ల పరుగు, త్రో బాల్, మ్యూజికల్ చైర్ పోటీలు**
**ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలకు రావాలని పిలుపు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా అనంతపురం జిల్లా మహిళా వింగ్ అధ్యక్షురాలు జమీల బేగం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలు శుక్రవారం అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి. ఈ క్రీడా పోటీలను ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు, లెజెండరీ లీడర్ మాధవ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాధవ మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగులు అటు కార్యాలయాల్లో పని ఒత్తిడిని, ఇటు ఇంటి పనుల బాధ్యతలను నిర్వహిస్తూ నిరంతరం ఒత్తిడికి లోనవుతుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పోటీలు వారిలో మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని నింపుతాయని పేర్కొన్నారు. ప్రతి రోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించడం ద్వారా మానసికంగా బలంగా తయారవ్వచ్చని సూచించారు. ఈ ఆదివారం (మార్చి 8) ఉదయం 10 గంటలకు ఏపీ ఎన్జీవో భవనంలో జరిగే మహిళా దినోత్సవ ప్రధాన వేడుకలకు మహిళా ఉద్యోగులందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

**హోరాహోరీగా పోటీలు:** ఈ క్రీడా ప్రాంగణంలో దాదాపు 200 మందికి పైగా వివిధ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. 100 మీటర్ల పరుగు పందెం, త్రో బాల్, షాట్ పుట్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్, అంతాక్షరి, లెమన్ స్పూన్ వంటి పోటీల్లో మహిళలు పోటాపోటీగా తలపడ్డారు. గెలుపోటముల కంటే ఉత్సాహంగా పాల్గొనడమే ప్రధాన లక్ష్యంగా సాగిన ఈ పోటీలు అందరినీ అలరించాయి.కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన జిల్లా నాయకులు రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, శ్రీధర్ బాబు, ట్రెజరర్ ప్రవీణ్ కుమార్, వంశీ, జిల్లా కార్యవర్గ సభ్యులు, సిటీ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు మరియు తాలూకా అధ్యక్ష కార్యదర్శులకు మహిళా విభాగం తరఫున జిల్లా ఉమెన్ వింగ్ చైర్మన్ ఎస్. జమీల బేగం, కన్వీనర్ సి. ఉష కృతజ్ఞతలు తెలియజేశారు.







## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- మడకశిర ఏపిటిఎఫ్**



**మడకశిర, మేజర్ న్యూస్:** టి ఈ టి నోటిఫికేషన్ 2010 సంవత్సరం కన్నా ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని యుటిఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.. స్థానిక పట్టణంలోని ఉపాధ్యాయ భవనం వద్ద శుక్రవారం చలో ఢిల్లీ పోస్టర్ ను యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో మార్చి 10వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్,రాష్ట్ర కౌన్సిలర్ అంజన మూర్తి, జిల్లా కార్యదర్శి లత రామకృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులు, గవ్వల రామకృష్ణ, మోహన్ కుమార్, బాల మురళి కృష్ణ, రఘునాథరావు, మండల అధ్యక్షకార్యదర్శులు సిద్దార్థ, రవి ప్రసాద్, సీనియర్ నాయకులు షైక్షవలి, సోమశేఖర్, రమేష్, లక్ష్మీపతి, ప్రభాకర్, కేశవరెడ్డి, హరినాథ్, లక్ష్మీదేవి,ఆదినారాయణ, మురళి, దేవరాజు, వెంకటేష్ చిరంజీవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కుంచిటిగ వక్కలిగ సంఘం డైరెక్టర్ పదవికి రాజీనామా



**అమరాపురం మేజర్ న్యూస్ :** కుంచిటిగ వక్కలిగ సంఘం డైరెక్టర్ పదవికి తన వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు గణేష్ పాత్రికేయుల సమావేశంలో శుక్రవారం పేర్కొన్నారు. అమరాపురం మండలం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గ కుంచిటిగ వక్కలిగ సంఘం కాల పరిమితి పూర్తి కావడంతో ప్రతి మండలం నుండి ఆరు మంది డైరెక్టర్లను ఎంపిక చేసుకోవాల్సి ఉండగా అందులో భాగంగా అమరాపురం మండలం నుండి తాను కూడా కుల బంధువుల సమక్షంలో డైరెక్టర్ గా ఎంపిక చేశారని, అయితే తన వ్యక్తిగత కారణాలవల్ల స్టీరింగ్ కమిటీ సభ్యులకు తన రాజీనామా పత్రాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాట్లకు పరిశీలన

**చిలమత్తూరు మేజర్ న్యూస్ :** హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రతి సంవత్సరం నియోజకవర్గ వ్యాప్తంగా రంజాన్ పవిత్ర మాసంలో ప్రతి ఒక్క మైనారిటీ సోదరీ, సోదరీమణులు పవిత్ర మాసంలో కఠోర దీక్షతో ఉపవాసాలు తో ఉంటున్నటువంటి ప్రతి ఒక్కరికి ఇఫ్తార్ విందు నిర్వహించడం జరుగుతుంది, ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా చీలమత్తురు మైనార్టీ సోదరీ సోదరీమణులకు ఇఫ్తార్ విందుకు సంబంధించిన ఏర్పాట్ల గురించి హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు సురేంద్ర , వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ చిలమత్తూరు లో ఉన్న మైనార్టీ కుల పెద్దలను కలిసి విందుకు సంబందించిన ఏర్పాట్లను తెలుసుకొని ఏర్పాట్లను సంసిద్ధం చేయాలని పార్టీ శ్రేణులకు, మైనారిటీ నాయకులకు పిలుపునివ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రంగారెడ్డి, నందిషప్ప, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరి గంగాధర్ , శ్రీదేవి,అశ్వ తప్ప, గౌరీశంకర్,లక్ష్మీనారాయణ యాదవ్, మైనార్టీ అధ్యక్షులు గౌస్ బాషా, మత పెద్దలు ఖాజా సాబ్, మున్వర్, అరబ్ జాన్, బాబా ఫక్రుద్దీన్, కలిముల్లా, కొంతమంది తెదేపా నాయకులు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## సోమగట్టలో చేపల చెరువు వేలం

**రూ.60 వేల ఆదాయం**



**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్ :-** శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం లోని సోమగట్ట పంచాయతీ పరిధిలో ఉన్న చేపల చెరువును గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం వేలం వేయడం జరిగింది. ఈ వేలం ప్రక్రియలో పలువురు గ్రామస్థులు పాల్గొని పోటీ పడ్డారు. చివరికి బడుగు నరసింహప్ప రూ.60 వేలకుగాను చెరువును చేపల పెంపకానికి దక్కించుకున్నారు. దీంతో గ్రామ పంచాయతీకి రూ.60 వేల ఆదాయం సమకూరింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ చెరువు ద్వారా చేపల పెంపకం చేపడితే గ్రామానికి ఆదాయం పెరగడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు.వేలం ప్రక్రియ గ్రామస్థుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించామని పంచాయతీ ప్రతినిధులు తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు పెంచాలి...

**కూడేరు మేజర్ న్యూస్ :-** సమగ్ర శిక్ష నందు కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ పద్ధతిలో క్షేత్రస్థాయి ఎంఆర్సి ఆఫీసు నందు విధులు నిర్వహిస్తున్న, కంప్యూటర్ ఆపరేటర్లు మెసెంజర్లు అకౌంట్ లో సి ఆర్ ఎం టి లు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల కేజీబీ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించి వారికి వేతనాలు పెంపు చేయాలని చలో విజయవాడ మార్చి ఆరవ తేదీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తలపెట్టిన దీక్షా కార్యక్రమానికి మద్దతుగా కూడేరు ఎంఆర్సి కేంద్రమునందు శుక్రవారం పలువురు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఉద్యోగులందరికీ మినిమం టైం స్కేల్ కల్పించి పెరిగిన ధరలు మరియు నిత్యావసరాల ధరలకు అనుగుణంగా నూతనంగా వేతన పెంపు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ఉమ్మడి జాబితాలో ప్రకటించి నిధులను కేంద్ర ప్రభుత్వం అరవై శాతం రాష్ట్ర ప్రభుత్వాలు నలభై శాతం అందిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేసే క్రమంలో ఉద్యోగులు అహర్నిశలు పనిచేస్తూ క్షేత్రస్థాయిలో ఎన్నో ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తక్షణమే వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు,గత ఏడు సంవత్సరాలుగా వేతనాలు పెంపు లేక అనేక సమస్యలనుఎదుర్కొంటున్నారని ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ఉద్యోగ క్రమంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వాలు దృష్టిలో ఉంచుకొని తమకు న్యాయం చేయాలని కోరారు విద్యాశాఖ మంత్రి గారు వేతనాల పెంపు కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని సాక్షాత్తు అసెంబ్లీలో ప్రకటన చేయడం చాలా విచారకరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సమకూర్చే నిధులతో రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల జీవితాలు వారి భవిష్యత్తును దృష్టిలో పెంచుకొని వేతనాలు పెంపు అనేది రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని తక్షణం న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాలు మారినా సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాలు మాత్రం మారలేదని వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే రెండు సంవత్సరాలు గడుస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల గురించి పట్టించుకోక పోవడం బాధాకరమైన విషయమని తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క వేతనాల పెంపు ఉద్యోగ భద్రత మరియు సమాన పనికి సమాన వేతనం హెల్త్ కార్డు మంజూరు చేయు తదితర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు కుంటన్న ,వెంకటరమణ, నాగమణి ,ఆదిలక్ష్మి, ఆదామ్బి తదితరులు పాల్గొన్నారు.



## రామా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణు లకు అన్నదానం..



**లేపాక్షి అక్షరమాలిక :-** మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రమా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ మాట్లాడుతూ గర్భిణీ మహిళలు ప్రాథమిక చికిత్సల కోసం లేపాక్షి లోని ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుండి వస్తుంటారని , పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉండాలని తనవంతుగా పౌష్టికాహారం తో కూడిన ఆహారం అందించే కార్యక్రమ నిర్వహిస్తుంటామన్నారు. 65 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, దయచేసి ఇబ్బంది,ఆరోగ్య సిబ్బంది, రమానందన్ మిత్రమండలి పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** మండల పరిధిలో గల గొంగటిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశంలో సిపిఎం నాయకులు పర్యటించారు, ఈ సందర్భంగా నాయకులు ప్రవీణ్, నరసింహులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మేము ఈ కార్యక్రమానికి హాజరయ్యామని ఉపాధి కూలీలకు పెండింగ్ లో వున్న బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, అదేవిధంగా కూలీలు పడుతున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పనిచేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కూడా ప్రభుత్వం కల్పించడం లేదని వాపోయారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది.

## బోరు మోటార్‌కు మరమ్మతులు చేయించిన వైసీపీ యువ నాయకులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నల్లమడ పంచాయతీ లోని ఎద్దుల వాండ్ల పల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా పంచాయతీ తాగునీటి బోరు బావి విద్యుత్ మోటార్ స్టార్టర్ మరమ్మతులకు గురై తాగునీటి సమస్య



నెలకొంది. అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా స్పందించకపోవడంతో అదే గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు తుమికిపల్లి సతీష్ యాదవ్, నరసింహులు లక్ష్మీనారాయణ యాదవ్ లు బోరు మోటర్, స్టార్టర్ కు మరమ్మతులు చేయించినట్లు ఆయన మేజర్ న్యూస్ కి తెలిపారు. దీంతో సుమారు పదివేల రూపాయల వరకు ఖర్చు వెచ్చించి ప్రజల దాహార్తిని తీర్చడానికి కృషి చేశారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారంకావడంతో గ్రామస్తులు సతీష్ యాదవ్, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలనిఎన్ టి ఏ. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెరగాలని ప్రభుత్వ బడులను బ్రతికించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.శివశంకర్ ఓ ప్రకటనలో తెలియజేశారు. మండల పరిధిలోని లోకోజు పల్లి ప్రాథమిక పాఠశాల గల గ్రామంలో వెళ్లి బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని వారికి తెలియ జేశారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి పోషక ఆహారం, దుస్తులు, పాదరక్షలు, తల్లికి వందనం లాంటి పథ కాలను ఎంతో సమర్ధవంతంగా నిర్వహిస్తుందని తెలియజేశారు. తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా తగు చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. మంచి నాణ్యమైన విద్య ప్రభుత్వ బడులలో సుశిక్షితులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని తెలిపారు. మండలంలో చాలా పాఠశాలల్లో 10 లోపు పిల్లలు ఉన్నారని వాటన్నిటిని వచ్చే ఏడాది 20 ప్లస్ గా నమోదు చేయడానికి తమ వంతు కృషి ఉంటుందని ఆ విధమైనటువంటి సహాయ సహకారం పిల్లల తల్లిదండ్రులు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో కనిపించని వైద్య సిబ్బంది.. ఇబ్బందుల్లో రోగులు

**అగళి మేజర్ న్యూస్:** అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉదయం 8:30 గంటలు సమయంలో వైద్య సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను కాపాడుకోవడానికి వచ్చిన రోగులు ఇబ్బందులు పడ్డారు. ఇరిగేపల్లి గ్రామానికి చెందిన మహిళ నీటి తొట్టిలోకి ప్రమాదవశాత్తు పడిపోవడంతో వెంటనే గమనించి కుటుంబీకులు అగళి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అప్పటికే ఆ మహిళ నీళ్లు తాగి స్పృహ కోల్పోవడంతో ఇక్కడ డాక్టర్లు గానీ ఇతర వైద్య సిబ్బంది గానీ ఎవరు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోగుల వెంట వచ్చిన వారు వైద్య సిబ్బంది లేరన్న ఆ విషయాన్ని ఆసుపత్రిలో ఫోటోలు వీడియోలు



తీస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చర్చ నియాంశమైంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను కాపాడుకోవడానికి కర్ణాటక రాష్ట్రం సిరా పట్టణా నికి తీసుకెళ్లి బంధువులు చికిత్సను అందించి ప్రాణం నిలబెట్టారు. సిబ్బంది వైద్యం కోసం వెళ్ళిన రోగులకు అందుబాటులో లేకుండా బయట తిరుగుతూ అడిగే వారు లేరు కదా అని పత్తాలేకుండా పోతున్నారు. అయితే సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తూ నెలనెలా జీతాలు మాత్రం తీసేసుకుంటున్నారని మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో సిబ్బంది సక్రమంగా పనిచేసేలా తగు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## పేద కుటుంబాల మహిళలకు నిత్యవసరాలు పంపిణీ..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డా.ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో పేద కుటుంబాల మహిళలకు 26 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు కల్లుమడి రవీంద్రనాథ్ వారి సతీమణి రమాదేవి కుమారుడు సుజయ్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకారం అందించినట్లు తెలిపారు. శుక్రవారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో నగర శివారు ప్రాంతాల్లో ఎంపిక చేసినటువంటి 10మంది పేద కుటుంబానికి చెందిన మహిళలకు నిత్యవసర వస్తువులను అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పండ మేరు వెంకటరమణ స్వామి హుండీ లెక్కింపు

### రూ. 1,24,525లు ,10 గ్రాముల బంగారం స్వామివారి ఆదాయం



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక పండ మేరు వెంకటరమణ స్వామి దేవాలయం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ పంపు నారాయణ మాట్లాడుతూ స్వామివారి హుండీ ఆదాయం రూ. 1,24,525 , 10 గ్రాముల బంగారం హుండీ ఆదాయం వచ్చిందని ఈ మొత్తాన్ని దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి ఆలయానికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ , ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి , ఈవో రామాంజనేయులు ఆలయ కమిటీ సభ్యులు పూజలు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బాలయ్య..

### మత సామరస్యానికి అద్దం పట్టిన కార్యక్రమం



**హిందూపురం మేజర్ న్యూస్:** రంజాన్ పండుగ సందర్భంగా హిందూపురం ఎమ్మెల్యే, నందమూరి బాలకృష్ణ శుక్రవారం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులతో సామరస్యంగా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా మత సామరస్యం, సోదర సౌభ్రాతృత్వానికి అద్దం పట్టింది. టీడీపీ పార్టీ నాయకులు, స్థానిక ముస్లిం సమాజ ప్రముఖులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. హిందూపురం పట్టణంలోని ఆల్ హీలాల్ మైదానంలో జరిగిన ఈ ఇఫ్తార్ విందు సమారోహంలో వివిధ రకాల వంటకాలు, పండ్లు, రసాలు, డేట్స్, షెర్బెట్‌లు సమకూర్చారు. రంజాన్ నియమాల ప్రకారం ఇఫ్తార్ సమయంలో ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ విందులో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్, ఎమ్మెల్యే పీ ఎ సురేంద్ర, స్వయంగా పాల్గొని అందరినీ స్వాగతించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ముస్లిం సమాజ ప్రజలతో సన్నిహితంగా మాట్లాడుకుని, రంజాన్ పండుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ , మా టీడీపీ పార్టీ అందరి సంక్షేమానికి, ఐక్యతకు, మత సామరస్యానికి నిబద్ధమై ఉంటుంది. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం మా పార్టీ సోదర సౌభ్రాతృభావానికి చిహ్నం, హిందూపురం లో అందరూ ఐక్యంగా ఉండి, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మా ప్రాంతంలో మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయి అని అన్నారు. టీడీపీ నాయకులు కూడా ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఈ ఇఫ్తార్ విందు హిందూపురం ప్రాంతంలో ఐక్యతకు ఒక మైలురాయిగా మారింది.



# సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనలతోనే విద్యార్థుల్లో సృజనాత్మకత

సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ఇన్నోవేషన్
ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి
ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓలు గోవిందరాజులు, హరికృష్ణ, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున
చిట్టి బుర్రలు... పెద్ద ఆలోచనలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** విద్య వైజ్ఞానిక ప్రదర్శనలతోనే విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరుగుతుందని ఎంఈఓలు గోవిందరాజులు, హరికృష్ణ, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, శ్రీనివాస కరస్పాండెంట్ శ్రీనివాసులు, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బెలుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో సైన్స్ ఇన్నోవేషన్ (విద్య వైజ్ఞానిక ప్రదర్శన) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పాఠశాల కరస్పాండెంట్ తో కలసి జ్యోతి ప్రజ్వలనతో సైన్స్ ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రయోగాత్మకంగా విద్యార్థులకు విద్యను బోధిస్తే కచ్చితంగా విద్యార్థుల్లో మెదడుకు ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. మనందరి నిత్య జీవితంలో సైన్స్ ముడిపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పట్టణాల్లోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బెళుగుప్ప లోని ప్రైవేట్ పాఠశాలలు ప్రతి ఏటా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారన్నారు. సైన్స్ ప్రాజెక్టులు చేయడం ద్వారా విద్యార్థుల్లో ఆలోచనలతో పాటు, ప్రయోగాల పై మక్కువ పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నతమైన ఆలోచనలతో చదివి సర్ సివి రామన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు సైన్స్, సోషియల్, గణితం పాఠ్యాంశాలకు సంబంధించిన సుమారు 200పైగా ప్రాజెక్టులను వారు పరిశీలించారు. అందులో సోలార్ సిస్టం, పెండలం, లేయర్స్ ఆఫ్ ద అట్మాస్ఫియర్, లేయర్స్ ఆఫ్ ద ఎర్త్, రెస్పిరేటరీ సిస్టం, రైన్ హార్వెస్టింగ్, ఎయిర్ పొల్యూషన్ కంట్రోలర్, కార్బన్ ప్యూరిఫికేషన్, సోలార్ పవర్ ఇరిగేషన్ సిస్టం, రూరల్ అర్బన్ సిటీ, ఫండమెంటల్ రైట్స్, వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్, డిఎన్ఏ, రోడ్డు భద్రతా నియమావళి, గణితమునకు సంబంధించిన వివిధ నమూనాలను విద్యార్థులు ప్రాజెక్టులతో పాటు వాటి వివరణ కూడా చాలా అద్భుతంగా వివరించారు. అనంతరం సైన్స్ ప్రాజెక్టులను అద్భుతంగా తయారుచేసి వివరించడం ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఉపాధ్యాయ బృందంతో కలిసి ముఖ్య అతిథులను మెమెంటోళ్ళతో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు గోవిందరాజులు హరికృష్ణ, టీడీపీ జిల్లా నాయకుల మల్లికార్జున, శ్రీనివాస



స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం వెంకటప్రసాద్, మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్, మైన్ స్కూల్ హెచ్ఎం లక్ష్మీపతి, అంబేద్కర్ కాలనీ స్కూల్ హెచ్ఎం నాగార్జున రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం సంధ్య, భారతి, శైలజ, నాగవేణి, మమత, ఎర్రి స్వామి, నవీనబాయి, మాలశ్రీ, శిరీష, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# వృద్ధాశ్రమంలో క్షయ వ్యాధిపై అవగాహన .



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధి వారోత్సవాలు సందర్భంగా పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వృద్ధాశ్రమంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టిబి సూపర్వైజర్ అబీద్ భాషా మాట్లాడుతూ రెండు వారాలకు మించి నిరంతరం దగ్గు జ్వరం వస్తున్న బరువు తగ్గిపోతున్న ఆకలి లేకపోయినా, టీబిటెస్ట్ చేసుకోవాలని ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు 60 సంవత్సరాలు పైబడిన వారు పాత క్షయ వ్యాధి రోగులు వారి ఇంటిలోని వారు ధూమపానం ఆల్కహాల్ సేవించు వారందరూ టి బి పరీక్ష చేయించుకోవాలన్నారు. గల్ల పరీక్ష వ్యాధి నిర్ధారణ అయితే మందులు ఉచితంగా ఇస్తారని ఈ విషయాలు మీ కుటుంబాల్లోనూ మీ గ్రామంలోనూ పెద్దలకి తెలియజేయాలన్నారు. అంతేకాక పౌష్టికాహారం కొరకు ప్రతినెల రోగి యొక్క బ్యాంకు ఖాతాకు ?1000 జమ చేస్తారని ఇలా 6000 రూపాయలు , మరిన్ని వివరాలు కోసం జిల్లా టీబి యూనిట్ సంప్రదించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు , ఏ ఎన్ ఎం తదితరులు పాల్గొన్నారు .

# పేదప్రజల కోసం ఆర్డిటిని రక్షించుకుందాం

సాకే వినయ్



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో భవన్‌లో దళిత, గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ ధర్మవరం నాయకుడు సాకే వినయ్ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థను రక్షించుకోవాలని, పేద ప్రజలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతపురం మరియు శ్రీ సత్య సాయి జిల్లాల్లో బడుగు, బలహీన వర్గాలు అయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ ప్రజలకు ఆర్డిటి సంస్థ అనేక విధాలుగా అండగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. అలాంటి ఆర్డిటి సంస్థను దూరం చేసే ప్రయత్నాలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.ఆర్డిటి సంస్థకు ప్రజల పూర్తి మద్దతు ఉందని, ప్రజాసంఘాలు, దళిత, గిరిజన సంఘాలు అన్నీ కలిసి ఆర్డిటి సంస్థను కాపాడుకోవడానికి ముందుకు రావడం ఆనందదాయకమని అన్నారు. బత్తలపల్లి మండల కేంద్రంలో ఆర్డిటి సంస్థ ఆసుపత్రులు స్థాపించి ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తోందని చెప్పారు. అలాగే మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న మహిళలకు ఉచితంగా పక్కా గృహాలు నిర్మించి అందజేసిందని గుర్తుచేశారు.అదేవిధంగా పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు అందిస్తూ పేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందించిందన్నారు. అలాంటి ఆర్డిటి సంస్థ ప్రస్తుతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆర్డిటి సంస్థను కాపాడుకోవడానికి ప్రతి రాజకీయ నాయకుడు ముందుకు వచ్చి తమ మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఆరవ తరగతికి ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోండి

-ఎంఈఓ రాజేశ్వరి దేవి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని మోటుమర్ల గ్రామం వద్దగల కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో (కేజీబీవీ) ఆరవ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ రాజేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 12వ తేదీ నుండి ప్రారంభమవుతుందని, దరఖాస్తులు ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు మాత్రమే స్వీకరించబడుతాయని తెలిపారు. అనంతరం ఎంపిక జాబితా ఏప్రిల్ 13న విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఆరవ తరగతిలో చేరుటకు 40 సీట్లు మాత్రమే కలవు అని తెలిపారు. ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న బాలికలు మాత్రమే అర్హులని తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతంలో ఉండు కుటుంబం వారు వార్షిక ఆదాయము 1,20,000 లోపు ఉండాలని తెలిపారు. అదేవిధంగా పట్టణ ప్రాంతంలో ఉండు కుటుంబంలో వారు 1,44,000 రూపాయలు లోపు ఉండాలని తెలిపారు. రిజర్వేషన్ల ప్రకారం ఓసికి 15 సీట్లు, ఎస్సీకి 5 సీట్లు, బీసీకి 10 సీట్లు ఉంటాయన్నారు. ప్రవేశములో బడి బయట ఉన్న బాలికలకు, అనాధలకు, దివ్యాంగులకు ప్రవేశ ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఉచిత నివాసంతో కూడిన నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఉందన్నారు.

# నూతన వధూవరులకు పెళ్లి వస్త్రాలు అందజేత

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీనివాసా నగర్ లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బెంగళూరు అరుణ్ కుమార్, నామాల శ్రీనివాసులు దాతల ద్వారా ఉచితంగా మంజునాథ్, అనూష వధూవరులకు తాళిబొట్టు, కాలిమెట్టలు, వివాహానికి సంబంధించిన వస్త్రాలు అందజేశారు. సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు చెన్నం శెట్టి జగదీశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ నూతన వధూవరులు పేద కుటుంబం అయినందున ఈ సహకారం అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# పెనుకొండలోని శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాలలో అక్రమాలు

ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకుని పరీక్షా కేంద్రాన్ని రద్దు చేయాలి - ఏఐఎస్ ఏ డిమాండ్

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ సిడిసి డీన్ ప్రొఫెసర్ రాంగోపాల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ పెనుకొండలో ఉన్న శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాలలో జరుగుతున్న అక్రమాలు, విద్యార్థులపై జరుగుతున్న వేధింపులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఆదిశేషరెడ్డి అధికార పార్టీ అండదండలతో ప్రభుత్వ నిబంధనలు, జీవోలను పట్టించుకోకుండా కళాశాలను స్వంత ఆస్తిలా నడుపుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న సమయంలో సత్యసాయి ఇంటర్మీడియట్ కళాశాలకు వెళ్లి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను అడ్డుకోవడం, వారి వివరాలు బలవంతంగా సేకరించడం, ఫోన్ నంబర్లు తీసుకోవడం వంటి చర్యలు విద్యార్థుల పరీక్ష సమయాన్ని వృథా చేసేలా జరిగాయన్నారు. ఇది విద్యా వ్యవస్థను అవమానపరిచే చర్య అని ఏఐఎస్ఏ నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా డిగ్రీ విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయడం, చదువు పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాలలోనే నిలిపివేయడం వంటి చర్యలతో విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. కాలేజీకి రాని విద్యార్థులకు కూడా అటెండెన్స్ వేసి, వివిధ ఫీజుల పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కళాశాలలో పరీక్షలు రాయడానికి వచ్చే ఇతర కళాశాలల విద్యార్థులకు కనీస సదుపాయాలు కూడా కల్పించడం లేదు. గేటు బయట రోడ్ల మీదే నిలబెట్టి కళాశాల కాంపౌండ్ లోపలికి కూడా అనుమతి ఇవ్వకపోవడం వంటి ఘటనలు విద్యార్థుల హక్కులను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొన్నారు. కాబట్టి వెంటనే విచారణ జరిపి శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల ను పరీక్షా కేంద్రంగా రద్దు చేయాలని, కళాశాల గుర్తింపును తొలగించాలని, ప్రిన్సిపాల్ ఆదిశేషరెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎ డిమాండ్ చేసింది. విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులను దోచుకునే యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు భీమేష్, జిల్లా నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇన్ సర్వీస్ టీచర్స్‌కు టెట్ నుండి మినహాయించాలి

## – ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ ముత్యాలప్ప

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇన్ సర్వీస్ టీచర్స్కు టెట్ నుండి మినహాయించాలని, అదేవిధంగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బికె ముత్యాలప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు ఏపీటీఎఫ్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టాన్ని ఆధారంగా చేసుకొని సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు టెట్ లో ఉత్తీర్ణులు కావాలని సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని, రెండు సంవత్సరాలలోపు ఉత్తీర్ణులు కాని వారిని ఉద్యోగాల నుండి తొలగించాలని తీర్పులో పేర్కొన్నారని తెలిపారు. ఇరవై, ముప్పై సంవత్సరాలు సర్వీస్ చేసిన ఉపాధ్యాయులు ఇప్పుడు టెట్ పరీక్ష పాస్ కావాలనే నిబంధన విదించడం సరియైనది కాదు అని తెలిపారు. కావున ఈ తీర్పు రావడానికి మూలమైన విద్యాహక్కు చట్టాన్ని పార్లమెంట్ లో సవరించాలని, టెట్ నోటిఫికేషన్ రాకముందు ఎంపికైన ఉపాధ్యాయులకు మినాయింపు ఇవ్వాలని, పదోన్నతులు పొందడానికి టెట్ ఉత్తీర్ణత సాదించాలనే నిబంధన ను తొలగించాలని డిమాండ్ చేస్తూ మార్చి 10వ తేదీన డిల్లీలో జంతరమంతర దగ్గర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు బలరాముడు, రవీంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ వాసుకుమార్, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు శంకర నారాయణ, హేమంత్ కుమార్, జిల్లా టెక్నికల్ కమిటీ సభ్యుడు యస్ పెద్ద ఓబిలేసు, ధర్మవరం మండల, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య, గోపి, అంజి నాయక్, కనగానపల్లి అధ్యక్షులు చంద్రశేఖర్, బయన్న, శ్రీనివాసులు, నాగప్ప, చెన్నుడు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జరిగిన ధ్వజస్తంభం స్థాపన పూజ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని యాదవ వీధిలో గల స్వయంభుగా వెలసిన స్వయంభు వరసిద్ధి వినాయక దేవాలయంలో పునర్నిర్మాణంలో భాగంగా అతి ముఖ్యమైన ఘట్టం ధ్వజస్తంభం పూజ స్థాపన కార్యక్రమం అత్యంత వైభవంగా ఆలయ కమిటీ వారు అర్చకులు రాజశేఖర్ శర్మ పౌరోహిత్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ ఈ ధ్వజస్తంభ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తాదులు పుర ప్రజలు దాతలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంతేకాకుండా ఈ ఆలయం దినదినం పెరుగుతూ తన మహిమను చాటుకుంటున్న స్వామి వారి కృపకు ప్రజలు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరుగుటకు సహకరించిన అందరికీ కూడా కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎస్సై లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల డీలర్ల అధ్యక్షుడు రఫీ

**కంబదూరు, మేజర్ న్యూస్ :** ఎస్ఐ లోకేష్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ ఆధ్వర్యంలో ఎస్ఐ లోకేష్ కు శాలువ కప్పి, పూలమాల వేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. లోకేష్ కుమార్ మండల ఎస్ఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్రైమ్ కేసు ల సంఖ్య పూర్తి స్థాయిలో తగ్గుముఖం పట్టి మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవనాన్ని గడపడం చాలా సంతోషకరంగా ఉందని పలువురు కొనియాడారు. మండలంలో చట్ట విరుద్ధ కార్యకలాపాలు కొనసాగిస్తున్న వారి ఆటలు అణిచి వేయడాని కోసం సిబ్బంది సహకారంతో చర్యలు తీసుకుని ఉక్కుపాదం మోపి అనతి కాలంలోనే ప్రజాధరణ పొందిన ఎస్ఐ గా కంబదూరు రావడం చాలా అదృష్టం అని ఒకరి కొకరు చర్చించుకోవడం గర్వించదగ్గ విషయం. సమస్య పరిష్కారం కోసం స్టేషన్ మెట్లు ఎక్కిన ఫిర్యాదు దారులకు, ఒక మిత్రుడుగా మెలుగుతూ, సమస్యను క్షుణ్ణంగా విని పరిష్కార కర్తగా ఎస్ఐ లోకేష్ ఉండటం వల్ల రాజకీయాలకతీతంగా, వర్గాల ప్రమేయం లేకుండా ఎవరంతకు వారు స్వచ్ఛందంగా వచ్చి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఘటన ఈ మండలంలో చాలా అరుదు అని చెప్పకనే చెప్పవచ్చు. ఏది ఏమైనా ఈ ఎస్ఐ మరింత ఉన్నత పదవుల స్థాయికి ఎదిగాలని కోరుకుంటూ, ఏ స్థాయిలో ఉన్న సరే కంబదూరు మండల అభివృద్ధి కోసం తన వంతు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాత్ర వహించి చేదోడువాదోడుగా నిలవాలని మండల ప్రజలు లోకేష్ ను కోరుచున్నామన్నారు.



## ఎస్ఐ లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల ఎస్ఐ గా పనిచేస్తున్న లోకేష్ కుమార్ జన్మదిన శుభ సందర్భంగా కంబదూరు ముస్లిం మైనారిటీ సోదరులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ లోకేష్ కుమార్ ను కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ రఫీ, అల్లా బకాష్, గోల్డ్ రఫీ, టీ నజీర్, యూసుఫ్ మౌలానా, స్కిన్ షేక్షావలి, జైనుల్లా, తదితర ముస్లిం సోదరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్ణకుంభంతో శ్రీ విధుశేఖర భారతి తీర్థులకు ఆహ్వానం..

**అనంతపురం మేజర్ న్యూస్ :** శ్రీ శృంగేరి శంకర మఠం విశాధిపతులు శ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామివారికి వేద పండితులు పూర్ణకుంభముతో స్వాగతం పలికారు నగరంలోని శారద నగర్ శ్రీ శృంగేరి శంకర మఠం లో యాత్రలో భాగంగా ఆలయానికి విచ్చేశారు. శృంగేరి నుండి మార్గ మద్యంలో అనంతపురం లోని శారదా పరమేశ్వరి దర్శించుకుని కర్నూలు జిల్లా జోగులాంబ, శ్రీశైలం నుండి బాపట్ల ద్వారా కాళహస్తి అక్కడి నుండి బెంగళూరు నుండి శ్రీ శృంగేరి శంకర మఠం కు వెళ్తారు. పుణ్యక్షేత్రాలు యాత్ర చేస్తూ యాత్రలో భాగంగా నగరానికి చేశారు. ఆలయంలోని శ్రీ వినాయక స్వామికి, చంద్రమౌళేశ్వర స్వామికి ఆదిశంకరాచార్యులకు శారదా పరమేశ్వరి మాతకు హారతి ఇచ్చి వెంటనే బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బ్రాంచ్ హెడ్ సత్యప్రసాద్ మాట్లాడుతూ.. స్వామివారు ఆకస్మికంగా దర్శనానికి రావడంతో నగరంలోని భక్తులకు ప్రజలకు సమాచారం ఇవ్వలేకపోయాము బాధను వ్యక్తం చేశారు. స్వామివారికి ఆలయ అర్చకులు మార్తాండ రామకృష్ణ నరసింహ లు స్వాగతం పలకగా బ్రాంచ్ హెడ్ సత్యప్రసాద్, మేనేజర్ మోహన్ రావు స్వామివారిని ఆహ్వానించారు.



# మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ట్రైనీ ఐపీఎస్ అశ్విన్

## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పోలీసులకు ఘన సన్మానాలు

**కంబదూర్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో చోళ రాజుల కాలంలో నిర్మించబడిన కమలం మల్లేశ్వర స్వామి పురాతన ఆలయాన్ని ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి అశ్విన్, డీఎస్పీ రవిబాబు, సీఐ నీలకంటేశ్వర, ఎస్సై లోకేష్ ఆధ్వర్యంలో సందర్శించారు. మల్లేశ్వర స్వామి ఆలయంలో ట్రైనింగ్ ఐపీఎస్ అధికారికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన సన్మానం చేశారు. అనంతరం పురాతన ఆలయం యొక్క గొప్పతనాన్ని, ఆలయ ప్రాంగణంలో గతంలో గుప్తనిధులకు ఎవరైనా పాల్పడ్డారా అని ఆలయ కమిటీ సభ్యులను ఐపీఎస్ ట్రైనింగ్ అధికారి తెలుసుకున్నారు. ఆలయంలో సీసీ కెమెరాలు నైపుణ్యాన్ని కనుక్కొని పరిశీలించారు. ఆలయం ప్రాంగణంలో దేవాలయాల చుట్టుపక్కల ఎలాంటి మద్యం తదితర అసాంఘిక కార్యకలాపాలు చేపడితే పోలీసులు దృష్టికి తీసుకురావాలని ఆలయ కమిటీ సభ్యులకు ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి అశ్విన్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పోలీసులకు ఘన సన్మానాలు నిర్వహించారు.





### ఏమప్పా... నారాయణస్వామి...

# అట్ట మాట్లాడొచ్చా..

### మండల టీడీపీ అధికార ప్రతినిధి ఓబుళపతి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** శింగనమల శ్రావణి పై ఇటీవల మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ నాయకుల సమావేశంలో జిల్లా నారాయణస్వామి మాట్లాడుతూ "ఎమ్మెల్యే శ్రావణి ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదనీ, నియోజకవర్గాన్ని గాలికి వదిలేశారు" అని చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వాస్తవానికి విరుద్ధమైనవని టిడిపి మండల అధికార ప్రతినిధి ఓబుళపతి శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మొదటిగా కమ్యూనిస్టు పార్టీల పట్ల మాకు ఎప్పుడూ గౌరవం ఉంది. అయితే మీలాంటి నాయకులు మాట్లాడేటప్పుడు ఒకసారి కాదు రెండుసార్లు ఆలోచించి మాట్లాడితే మంచిదన్నారు. ఎందుకంటే మా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రతిరోజూ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి, ప్రజలకు ఏమి చేయగలం, నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయగలం అనే ఆలోచనతో పనిచేస్తున్న ఎమ్మెల్యేలలో ముందువరుసలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి శింగనమల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి తెలుసుకొని మాట్లాడితే మంచిది. బుక్కరాయసముద్రం నుండి పప్పూరు వరకు తారు రోడ్డు వేయడం మా ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. ఆ రోడ్డులో మీ గ్రామం కూడా ఉంది. అది మీకు కనిపించలేదా? అని ప్రశ్నించారు. దండవారపల్లి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయి. గోకుల్ షెడ్లు నిర్మిస్తున్నామనీ తెలిపా. ఇంకా మీ గ్రామంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇవన్నీ గత వైఎస్సార్ ప్రభుత్వంలో కాకుండా, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మా ఎమ్మెల్యే నాయకత్వంలో జరుగుతున్న పనులు,రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని మీరు చేసిన వ్యాఖ్యలు కూడా పూర్తిగా తప్పు ఏమప్పా నారాయణ స్వామి ఇట్లా మాట్లాడడం మంచిది కాదు కదా... వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది అని మండల టిడిపి అధికార ప్రతినిధి ఓబుళపతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

### విద్యుత్ సమస్య పరిష్కారానికే

## కరెంటోళ్ల జనబాట : విద్యుత్ శాఖ ఏడి రఘు






**అగళి మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ప్రజలకు అందించే విద్యుత్ సరఫరా లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వము"కరెంటోళ్ల జనబాట" కార్యక్రమాన్ని తీసుకువచ్చారని మండల విద్యుత్ శాఖ ఏడి రఘు పేర్కొన్నారు.కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అగళి మండలం కేంద్రంలోని పలు కాలనీలలో విద్యుత్ శాఖ ఏడి రఘు తన సిబ్బందితో వెళ్లి పరిశీలించారు..అక్కడి ప్రజలతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని విద్యుత్ సరఫరా లో సమస్యలను పరిష్కరించి, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వము ప్రతి మంగళవారం,శుక్రవారం ఎంపిక చేసిన గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారులు పరిశీలిస్తామని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ముఖ్యంగా 11 కేవీ, ఎల్ టి లైన్ లో వ్యవసాయ విద్యుత్తు లైన్ల పరిశీలన, క్రిందకు వేలాడే విద్యుత్ తీగలను సరిచేయడం, వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాల గుర్తింపు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల ఎత్తును పెంచడం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం చేస్తామన్నారు. తమ ఇండ్లపై చేతికంది ఎత్తులో విద్యుత్ లైన్లను తదితర గ్రామంలోని వివిధ రకాల విద్యుత్ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువస్తే వాటిని ఆన్లైన్లో నమోదు చేసి పంపి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఏడి రఘు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడి రఘు తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది సీనియర్ లైన్మెన్ లు, ఉమాపతి, నరసింహామూర్తి, జేఎల్ఎండి తిప్పేస్వామి, కృష్ణ తిప్పేస్వామి,మహేష్,నవీన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### వారంటీ ఉన్నా రిపేర్ చేయని

# శాంసంగ్ సర్వీస్ సెంటర్!!

### కస్టమర్‌కు ముప్పు తిప్పలు!!

### నీకు దిక్కున్న చోట చెప్పుకోమని నిర్లక్ష్యంగా సమాధానం!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** నీళ్లలో పడలేదని చెప్పినా "ఉప్పు నీళ్లు పడ్డాయి" అంటూ నిరాకరణ న్యాయం కోసం కన్స్యూమర్ కోర్టుకు వెళ్తానని, కస్టమర్ భీమా.. అనంతపురం నగరంలోని సాంసంగ్ షోరూమ్‌లో ఉన్న సర్వీస్ సెంటర్ నిర్లక్ష్య ధోరణి బయటపడింది. వారంటీ ఉన్నప్పటికీ మొబైల్ ఫోన్ రిపేర్ చేయకుండా కస్టమర్‌ను ఇబ్బందులకు గురిచేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. అనంతపురం నగరానికి చెందిన భీమా ఇటీవల ఎస్,25 అల్ట్రా మొబైల్ ఫోన్ కొనుగోలు చేసి వాడుతున్నారు. కొనుగోలు చేసినప్పటి నుంచి ఎలాంటి సమస్యలు లేకుండా ఫోన్ ఉపయోగిస్తున్న భీమా, మూడు రోజుల క్రితం ఒక్కసారిగా మొబైల్ ఫోన్ ఆగిపోవడంతో సర్వీస్ సెంటర్‌ను ఆశ్రయించారు. సర్వీస్ సెంటర్ సిబ్బంది ముందుగా బిల్ చూపించాలని కోరడంతో భీమా ఒరిజినల్ బిల్ తీసుకుని వెళ్లారు. బిల్ పరిశీలించిన సిబ్బంది మొబైల్ ఫోన్‌కు వారంటీ ఉందని, వారంటీ పరిధిలోనే రిపేర్ చేసి ఇస్తామని తెలిపారు. అయితే మొబైల్‌ను





ఒకరోజు తమ వద్ద ఉంచుకుని మరుసటి రోజు రావాలని చెప్పారు. తరువాతి రోజు వెళ్లిన భీమాకు సర్వీస్ సెంటర్ సిబ్బంది మొబైల్‌లో నీళ్లు పడ్డాయని, అదీ కూడా ఉప్పు నీళ్లు ఉన్నాయని చెప్పి వారంటీ వర్తించదని తెలిపారు. అయితే మొబైల్ ఫోన్ ఎప్పుడూ నీళ్లలో పడలేదని, ఎటువంటి వాటర్ డ్యామేజ్ జరగలేదని భీమా పలుమార్లు వివరించినప్పటికీ సిబ్బంది వినిపించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆయన ఆరోపించారు. మంచినీళ్ల వల్ల అయితే వారంటీలో రిపేర్ చేస్తామని, కానీ ఉప్పు నీళ్ల వల్ల జరిగిందని చెప్పి ఫోన్ రిపేర్ చేయడానికి నిరాకరించారని భీమా తెలిపారు. అంతేకాకుండా "మీకు ఎక్కడ కావాలంటే అక్కడ చెప్పుకోండి" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

వారంటీ ఉన్నప్పటికీ సర్వీస్ సెంటర్ రిపేర్ చేయకుండా తిరస్కరించడం అన్యాయమని భీమా పేర్కొన్నారు. తనకు న్యాయం జరిగేంత వరకు పోరాడతానని, అవసరమైతే కన్స్యూమర్ కోర్టును ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. మొబైల్ రిపేర్ కోసం వచ్చిన కస్టమర్‌తో ఈ విధంగా వ్యవహరించడం సరైంది కాదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నగరంలో వినియోగదారుల్లో కూడా చర్చ జరుగుతోంది.

### రాధాస్వామి విద్యాలయంలో

# ఘనంగా సైన్స్ దినోత్సవం

### పరిశోధనలో ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎంఈఓ ఎస్సైల పిలుపు

### 58 ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులు.







**కుందుర్పి మేజర్ న్యూస్** విద్యార్థులు పరిశోధనలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి తిప్పేస్వామి,ఎస్సై మహేష్ లు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని శ్రీరాధాస్వామి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సైన్స్ ఫెర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ టి.రాజు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సహాయంతో 58 సైన్స్ ప్రాజెక్ట్ లను తయారు చేసిన విద్యార్థులు ఈ సందర్భంగా ప్రదర్శించారు.ఒకటి నుండి ఏడు తరగతి విద్యార్థులు ప్రదర్శనలో ఉంచిన ప్రాజెక్టులు చాలా బాగా ఆకట్టుకున్నాయి.నేటి సమాజంలో అత్యంత ప్రాధాన్యమైన కాలుష్య నివారణ,రోడ్డు సేఫ్టీ, పర్యావరణ పరిరక్షణ, వాయు,జల,రోడ్డు ఇతర రవాణాలకు సంబంధించిన ప్రదర్శనలు చాలా బాగా ఆకట్టుకున్నాయి. సహజంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వచ్చే వివిధరకాల వ్యాధులు అవి రావటానికి కారణాలపై విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు.విద్యార్థులు ఏర్పాటు చేసిన అన్ని ప్రాజెక్టులను వీక్షించిన అతిథులు అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతివిద్యార్థి చదువుతోపాటు పరిశోధనతో కూడినవిద్యలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ప్రధానంగా గ్రామీణప్రాంతాల విద్యార్థులలో సైన్స్ ఫెయిర్ లాంటి కార్యక్రమాల ద్వారా వారి ప్రతిభను బయటకు తీసేదుకు పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న మంచికార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఎలాంటి ఆధునిక పరికరాలు లేని కాలంలో అనేకమంది సైంటిస్ట్ మేధావులు వారి తెలివితేటలను ఉపయోగించి ప్రయోగాలు విజయవంతం చేశారని,అలాంటివారిని ఆదర్శంగా తీసుకుని నేటికంప్యూటర్ సమాజంలో ప్రతి విద్యార్థి పరిశోధన పరంగా విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నూర్ మొహమ్మద్, మండలఎంఐసి కోఆర్డినేటర్ దాదావలి,సిఆర్పి బాబు,మెసెంజర్ఆంజనేయులు ఆర్డిటి ప్రతినిధి తిప్పేస్వామి,పాఠశాల సిబ్బంది రంగనాయకులు,దిలీప్ కుమార్,హనుమంత రాయుడు,యామిని, ఉమాదేవి,మౌనిక,హరిత ప్రతిభ,తేజస్విని,వీరదేవి, మీనాక్షి, కేరళ టీచర్స్ ప్రణీతదయల్ షైనీ దయల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ రెన్యువల్

# ఉద్యమానికి తరలిరండి

### మాజీ ఎంపీ తలారి రంగయ్య పిలుపు



**కుందుర్పి(మేజర్ న్యూస్)** ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ కోసం మార్చి 10న చేపట్టనున్న పోరాట ఉద్యమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక ఫాదర్ ఫెర్రర్ కళ్యాణమండపంలో శుక్రవారం వైసీపీమండల కన్వీనర్ కురుబ హనుమంతరాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తలారి రంగయ్య కార్యకర్తలతో కలిసి మాట్లాడారు ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ అత్యంత వెనుకబడి ఎడారిగా మారుతున్న అనంతపురం జిల్లాలో దత్తత తీసుకొని వెనకబడిన జిల్లాలోని అనేకమంది బడుగు,బలహీన పేద ప్రజలకు అండగా నిలబడి విద్య,వైద్య,ఉపాధి ఆర్థిక చేతనందిస్తూ అనేక ఉద్యోగాలు కల్పిస్తూ,అటు రైతులకు ఇటుమహిళలకు అన్ని రంగాలలోనూ ముందుకు తీసుకెళ్తున్న వారికి భరోసా కల్పించిన ఆర్డిటి స్వచ్ఛంద సంస్థలో ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ చేయటంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడానికి తప్పుపడుతూ మార్చి 10వ తేదీన మండలకేంద్రం నుండి ప్రారంభమయ్యే మహా ఉద్యమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి,వైసిపి నాయకులు,కార్యకర్తలు అనేకమంది సర్పంచులు, ఎంపీటీసీలు,పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### కీర్తన గోల్డ్ మోసం కేసులో

# కీలక మలుపు!!

**బాధితుల పక్షాన నిలిచిన నాలుగో పట్టణ సీఐ జగదీష్!!**
**రెండు కేజీల బంగారం మోసంపై లోతైన దర్యాప్తు!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురంలో సంచలనం సృష్టించిన కీర్తన గోల్డ్ మోసం కేసులో కీలక మలుపులు చోటు చేసుకుంటున్నాయి. బాధితులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో నాలుగో పట్టణ సీఐ జగదీష్ ఈ కేసుపై లోతుగా దర్యాప్తు చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. వివరాల్లోకి వెళ్తే... హెచ్డీఎఫ్‌సీ బ్యాంకులో తమ బంగారు నగలను తాకట్టు పెట్టిన పలువురు బాధితుల వద్ద నుంచి అక్కడ పనిచేస్తున్న కొంతమంది వ్యక్తులు ఆ బంగారాన్ని విడుదల చేయించి, అనంతపురంలో ఉన్న కీర్తన ఫైనాన్స్‌లో మళ్లీ తాకట్టు పెట్టినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. ఈ ప్రక్రియలో సుమారు రెండు కేజీలకు పైగా బంగారం అక్రమంగా తాకట్టు పెట్టి భారీ మోసం జరిగినట్లు సమాచారం. ఈ ఘటనపై ఇప్పటికే డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేసులు నమోదు చేసి కొంతమంది నిందితులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసును మరింత లోతుగా విచారిస్తున్న నాలుగో పట్టణ సీఐ జగదీష్ కీలక వ్యక్తులను విచారణకు పిలిపించి బంగారం ఎలా విడుదలైంది, ఎలాంటి మార్గాల్లో కీర్తన ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టారు, ఈ మోసం వెనుక మరెవరెవరు ఉన్నారు అనే అంశాలపై సమగ్రంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాధితులకు తీవ్ర అన్యాయం జరిగిన దృష్ట్యా వారికి న్యాయం జరిగేలా పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు బయటపడే అవకాశం ఉందని పోలీసు వర్గాలు సూచిస్తున్నాయి. ఇక కేసుపై సీఐ జగదీష్ లోతుగా దర్యాప్తు చేపట్టడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ త్వరలో తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### సీమ కరువుకు

# శాశ్వత పరిష్కారం

**అసెంబ్లీలో విప్ కాలవ**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** శతాబ్దాల రాయలసీమ కరవుకు శాశ్వత పరిష్కారం చూపుతున్న దార్శనికుడు నారా చంద్రబాబు నాయుడని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కొనియాడారు. శాసనసభలో శుక్రవారం ద్రవ్య వినిమయ బిల్లుపై ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సంక్షేమ, అభివృద్ధిలో గొప్పగా విరాజుల్లుతోందన్నారు. బడుగుల సంక్షేమం కోసం ఏటా బడ్జెట్లో సుమారు రూ.1.30 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. ముఖ్యంగా ఎటువంటి తోడులేని, పని చేయలేని స్థితిలో బతుకుతున్న అభాగ్యులకు పాలకులు చేయూతనిచ్చి ఆదుకోవాలని విధురనీతి చెబుతోందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఉన్న 63లక్షల మంది నిరుపేదలను ప్రతినెల పింఛన్ తో ప్రభుత్వం ఆదుకుంతోందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వనంత ఎక్కువ డబ్బులు పెన్షన్ రూపంలో నిరుపేదలకు పంచుతుండటాన్ని ప్రభుత్వం ఓ బాధ్యతగా చేపట్టిందన్నారు. ఒకటవ తేదీ గ్రామాల్లో పింఛన్ పంపిణీకి వెళ్ళినప్పుడు అనేక మంది చంద్రబాబును తమ కుటుంబ పెద్దలా, ఒక దేవుడిలా కొలుస్తున్నారన్నారు. అందులో తాము భాగస్వాములైనందుకు ఎంతో ఆనందిస్తుంటామన్నారు. కదలలేని స్థితిలో మంచానికే పరిమితమైన వారు నెలకు రూ.15,000 పెన్షన్ తీసుకుంటూ తమ ఆరోగ్య సంరక్షణతో పాటు కుటుంబ పోషణ, పిల్లల చదువుకు చేయూతగా నిలుస్తున్నారన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ ద్వారా రైతు కుటుంబాలకు ఏటా రూ.20వేలు పెట్టుబడి రాయితీ కింద మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకము ద్వారా ప్రతి పేద విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక చేయూత అందిస్తుండటం సంతోషించతగ్గ పరిణామన్నారు. దీనివల్ల చాలా కుటుంబాల్లో పిల్లలు మధ్యలో చదువు ఆగిపోకుండా కొనసాగించడానికి దోహదపడుతుందన్నారు. ఏడాదికి ప్రతి పేద కుటుంబానికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం, స్త్రీ శక్తి ద్వారా బాలికలు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో కొనసాగుతున్నా, వీటన్నింటినీ పేదలకు కల్పిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి, అంకితభావం, బాధ్యతను తెలియజేస్తోందన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు సాగునీరు అందించడంలో చంద్రబాబు ప్రభుత్వం కీలకపాత్ర పోషిస్తోందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో 2014 -19 మధ్య సుమారు రూ.65 వేల కోట్లు సాగునీటి రంగానికి ఖర్చు చేశారని వివరించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో రాయలసీమలో అనేక ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువను విస్తరించడం ద్వారా నేడు 50 టీఎంసీల నీటిని సీమ జిల్లాలకు తరలించడం గొప్ప విషయమన్నారు. కేవలం వర్షాధారంపై ఆధారపడ్డ ప్రాంతాల్లో అనేక సాగునీటి వనరులు ఎండాకాలంలో కూడా నీటితో కళకళలాడుతుండటం సీమ జిల్లాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

### నవవధువు మిస్సింగ్ కేసులో

# విస్తు పోయే నిజాలు!!

పక్కా స్కెచ్ తో ప్రియుడుతో వెళ్లిపోయిన నవవధువు.
బెంగళూరులో ఉన్నట్టు సమాచారం.
లోతుగా దర్యాప్తు చేపట్టిన మూడో పట్టణ పోలీసులు.
పెళ్లయి 20 రోజులు...
బస్టాండ్‌లో భర్తను వదిలి వెళ్లిపోయిన పెళ్లికూతురు!!!




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** ప్రియుడు నుంచి భర్తకు హెచ్చరిక మెసేజ్‌లు,పీరియడ్స్ ప్యాడ్స్ తెమ్మని పంపి అదృశ్యం, బెంగళూరులో ఉన్నట్లు కాల్ డీటెయిల్స్‌లో వెల్లడి అనంతపురం జిల్లాలో కొత్తగా పెళ్లైన యువతి అదృశ్యమైన ఘటన సంచలనంగా మారింది. పెళ్లి జరిగిన కేవలం 20 రోజుల్లోనే భర్తను బస్టాండ్‌లో వదిలి వెళ్లిపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఘటనపై కేసు నమోదు చేసిన మూడో పట్టణ పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే... కర్ణాటక రాష్ట్రానికి చెందిన యువకుడికి అనంతపురం జిల్లా కుందుర్పి మండలానికి చెందిన యువతితో గత నెల పెద్దలు కుదిర్చిన వివాహం జరిగింది. అయితే పెళ్లి జరిగినప్పటి నుంచి భార్య భర్తను దూరంగా ఉంచుతూ, తనకు కొంత సమయం కావాలని చెబుతూ వస్తున్నట్లు సమాచారం. పెళ్లి అయిన 20 రోజులు గడిచినా ఇద్దరి మధ్య దాంపత్య జీవితం ప్రారంభం కాలేదని తెలిసింది. ఈ సమయంలో యువతి ప్రియుడిగా భావిస్తున్న వ్యక్తి నుంచి భర్తకు మెసేజ్‌లు వచ్చినట్లు సమాచారం. "నీ భార్యను తాకవద్దు... తాకితే పరిణామాలు వేరేలా ఉంటాయి" అంటూ హెచ్చరికలు వచ్చినట్లు భర్త తెలిపినట్టు తెలిసింది. అయినప్పటికీ భర్త ఆ విషయాన్ని పెద్దగా పట్టించుకోకుండా భార్యను తన వెంట తీసుకెళ్తూ వచ్చాడని సమాచారం. ఇదిలా ఉండగా ఆరోగ్యం బాగోలేదని చెప్పిన భార్యను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఇద్దరూ కుందుర్పి నుంచి అనంతపురం బస్టాండ్‌కు వచ్చారు. అక్కడికి చేరుకున్న తర్వాత తనకు పీరియడ్స్ వచ్చాయని చెప్పి పీరియడ్స్ ప్యాడ్స్ తెమ్మని భర్తను పంపించింది. భర్త అవసరమైన వస్తువులు తీసుకుని తిరిగి వచ్చేసరికి యువతి అక్కడ కనిపించకపోవడంతో అతను తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. తన భార్య కనిపించడం లేదని మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో భర్త ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాల్ డీటెయిల్స్ ఆధారంగా యువతి బెంగళూరులో ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఆమెను గుర్తించి తీసుకురావడానికి పోలీసులు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా "ఇష్టం లేకపోతే ముందే చెప్పి వెళ్లిపోవచ్చు... ఇలా మోసం చేయడం బాధగా ఉంది" అంటూ భర్త ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ ఘటనపై మూడో పట్టణ పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ కొనసాగిస్తున్నారు.

### అవ్వ అకౌంట్‌పై కన్నేసిన మనవడు..

# ఫోన్‌పే ద్వారా రూ.3.5 లక్షలు మాయం!!

**మెసేజ్‌లు డిలీట్ చేస్తూ విడతల వారీగా డబ్బు డ్రా!!**
**అవ్వ ఫిర్యాదుతో మూడో పట్టణ పోలీసుల దర్యాప్తు!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలో వృద్ధురాలి బ్యాంక్ ఖాతా నుంచి ఫోన్‌పే ద్వారా విడతల వారీగా సుమారు రూ.3 లక్షల 50 వేల వరకు డబ్బు డ్రా చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో వృద్ధురాలి మనవడే ఈ మోసానికి పాల్పడినట్లు బయటపడటంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై మూడో పట్టణ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... అనంతపురం నగరంలోని రెండో రోడ్డు ప్రాంతంలో నివసిస్తున్న ఓ వృద్ధురాలు తన భర్త మరణానంతరం ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో పాటు తన పెన్షన్ డబ్బులను బ్యాంక్ ఖాతాలో జమచేసుకుని జీవనం సాగిస్తోంది. ఆమె భర్త వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి మరణించడంతో వచ్చిన డబ్బులు కూడా అదే ఖాతాలో ఉంచుకున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా వృద్ధురాలి కూతురు, మనవరాలు కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చినప్పుడు మనవరాలి భర్త ఫోన్ కావాలంటూ తరచూ అడిగి తీసుకునేవాడని తెలిసింది. ఈ అవకాశాన్ని సాకుగా చేసుకున్న అతడు ఫోన్‌పే ద్వారా వృద్ధురాలికి తెలియకుండా విడతల వారీగా డబ్బు డ్రా చేస్తూ వచ్చాడని సమాచారం. డబ్బు డ్రా అయినట్లు వచ్చే మెసేజ్‌లను కూడా వెంటనే డిలీట్ చేస్తూ వృద్ధురాలికి విషయం తెలియకుండా చూసుకున్నట్లు తెలుస్తోంది.
ఇటీవల పెన్షన్ డబ్బులు అవసరమై బ్యాంక్‌కు వెళ్లిన వృద్ధురాలు తన ఖాతాలో ఉన్న మొత్తం డబ్బు కనిపించకపోవడంతో ఆశ్చర్యానికి గురైంది. బ్యాంక్ అధికారులను అడిగి విచారించగా ఫోన్‌పే ద్వారా పలుమార్లు డబ్బు డ్రా అయినట్లు వెల్లడైంది. దీంతో విషయం తెలుసుకున్న వృద్ధురాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వృద్ధురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. ఈ ఘటనలో మనవడిపై ఆరోపణలు వెలువడగా, అతడు ఎలా డబ్బు డ్రా చేశాడు, ఇంకా ఎంత మొత్తం తీసుకున్నాడు అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇక వృద్ధురాలు తన మనవరాలికి ఇబ్బంది కలగకుండా తనకు న్యాయం చేయాలని కోరుకుంటూ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. మూడో పట్టణ పోలీసులు వృద్ధురాలికి భరోసా ఇస్తూ కేసును సీరియస్‌గా విచారిస్తున్నారు.

### "యువ వైద్యులు గ్రామీణ ప్రజల

# ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**వైస్ చాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్,**
**ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ**



**అనంతపురం, మేజర్ న్యూస్ మార్చి 06 :** అనంతపురం "2కే 20 బ్యాచ్" వైద్య విద్యార్థుల "వైద్య పట్టా ప్రదానోత్సవం" ... యువ వైద్యులు గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ పి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం అనంతపురం మెడికల్ కాలేజీ యందు ఓకే 20 బ్యాచ్ 2020లో రైత్య విద్యలో ప్రవేశించిన విద్యార్థుల చదువు పూర్తి అయిన సందర్భంగా వారికి వైద్య పట్టా ప్రధాన ఉత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి రోగిని ప్రేమతో కరుణతో సహానుభూతితో చూడాలని తెలిపారు. వైద్య వృత్తి అన్నది మానవ సేవకు అంకితమైన పవిత్రమైన బాధ్యత అని అన్నారు. యువ వైద్యులు వైద్యరంగంలో నిరంతరం జరుగుతున్న నూతన ఆవిష్కరణలను ఎప్పటికప్పుడు ఆకలింపు చేసుకోవాలని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జినోమిక్స్ సైన్స్ లను తమ వృత్తిలో మిళితం చేసుకోవాలన్నారు. వైద్య



విద్యార్థి తమ తల్లిదండ్రులు అన్న తలలను సహకారం చేస్తూ రోగులను సహాయ గుర్తుతో చూస్తూ సమాజానికి సేవ చేయాలని తద్వారా దేశానికి తోడ్పాటు అందించాలన్నారు. మెడికల్ కాలేజీలో వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసుకుని పట్టాలు అందుకుంటున్న విద్యార్థులకు రాష్ట్ర ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఒక వైద్యుడు రోగికి కేవలం చికిత్స అందించే వ్యక్తి మాత్రమే కాకుండా, అతని జీవితంలో ఆశను నింపే వ్యక్తి కావాలని అన్నారు.
వైద్య విద్యను పూర్తి చేసిన ఈ యువ వైద్యులు సమాజం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలని ఆయన సూచించారు.వైద్య రంగం ఎప్పటికప్పుడు మారుతూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వైద్యులు నిరంతరం కొత్త జ్ఞానం సంపాదిస్తూ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించార. ఈ రోజు పట్టా అందుకుంటున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలల్ని నిజం చేసే దిశగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతపురం మెడికల్ కాలేజీ నుంచి బయటకు వెళ్లే ప్రతి వైద్యుడు దేశానికి మంచి సేవలందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
చివరిగా పట్టాలు అందుకుంటున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, వారి వైద్య సేవలు అనేకమంది ప్రాణాలను కాపాడే మహోన్నత సేవగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.








## దేవతాప్రతిమలతో వెలుగొందుతున్న
# కదిరి పట్టణం



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుంచి కదిరి తిరువీధులు గోవింద నామస్మరణతో మార్మోగుతోంది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ వెండిదండి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు అత్యంత అద్భుతంగా కొనసాగుతున్నాయి. తిరువీధుల తో పాటు.. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో విద్యుత్ దీప కాంతుల మధ్య దేవతామూర్తులు ప్రతిమలను ఏర్పాటు చేశారు. విద్యుత్ కాంతుల మధ్య దేవతామూర్తుల ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.







## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా
# భారీ ర్యాలీ, సభ సాంస్కృతిక కార్యక్రమాలు..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంత మహిళా ఆధ్వర్యంలో మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత కోసం భారీ ర్యాలీ, బహిరంగ సభ మరియు సంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తామని లలిత కళా పరిషత్ కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది పద్మజ తెలిపారు. ఈ కార్యక్రమం కృష్ణ కళామందిర్ నుండి లలిత కళాపరిషత్ వరకు ర్యాలీగా ప్రారంభమై అనంతరం సభగా కొనసాగుతుందని, కార్యక్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్ సి. మృణాళిని గారు ( విశ్రాంత ఆచార్యులు,కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం కన్వీనర్ ) హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యవాణి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్, డిఆర్ఓ శ్రీ మలోల, డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి, బీసీ అండ్ ఎస్సీ సంక్షేమ అధికారి కుష్బూ కొఠారి వివిధ శాఖల ఉన్నతాధికారుల ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళల అభివృద్ధి హక్కుల పరిరక్షణ సమాజంలో మహిళల పాత్ర పై సందేశం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమాన్ని అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని మహిళా ఆర్గనైజేషన్ ఐద్వా, జే వివి, ఇన్నర్ వీల్, రెడ్స్, యుటిఎఫ్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్, ఆశా వర్కర్స్, మున్సిపాలిటీ వర్కర్స్, ఎస్ జి ఆర్.పీస్, పలు అన్ని రకాల ఆర్గనైజేషన్ పాల్గొంటాయన్నారు. అలాగే మహిళల ప్రతిభను ప్రోత్సహించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు అవగాహన కార్యక్రమంలో కూడా నిర్వహించబడతాయి రంగాల్లో ముందుగా రావాలని లక్ష్యంతో ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళలు విద్యార్థులు యువతీ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.